



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైయస్ఆర్ కడప

గురువారం 08 మే 2025

పేజీలు - 11


## ఆ రోడ్డుకు...
# మోక్షం లేదా?



**ప్రభుత్వం మారిన అతీగతీ లేని కడప-విజయవాడ రహదారి**

**పట్టించుకోని పోరుమామిళ్ళ సుందరీకరణ అర్ధాంతరంగా వదిలేసిన కాంట్రాక్టర్**

**అధికారంలోకి రాగానే వందరోజుల్లో పూర్తిచేస్తామన్న రితీష్‌రెడ్డి**

**11 నెలలవుతున్నా అడుగు ముందుకు పడని వైనం**

ఎంతో కీలకమైన కడప- విజయవాడ ప్రధాన రహదారిలోని పోరుమామిళ్ళ పట్టణ రహదారి పరిస్థితి దారుణంగా తయారైంది. వైసీపీ సర్కార్ పోయి కూటమి ప్రభుత్వం వచ్చినా అతీగతీ లేదు. అసలు దీని గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రూ.25 కోట్లతో చేపట్టిన పోరుమామిళ్ళ సందరీకరణలో భాగంగా చేపట్టిన ఈ పనిని కాంట్రాక్టర్ అర్ధాంతరంగా.. అసంతపూర్తిగా వదిలేశారు. రోజురోజుకు పట్టణం విస్తరిస్తున్న క్రమంలో ఈ రహదారి ఎంతో కీలకం. కానీ.. అసంపూర్తి పనులు అడుగుకూడా ముందుకు వేయకపోవడంతో పట్టణ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. బద్వేల్ నియోజక వర్గ తెలుగుదేశం నాయకులు రితేష్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అధికారంలోకి వస్తే వందరోజుల్లోనే పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామని చెప్పారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 11నెలలు గడుస్తున్నా పనుల్లో ఎటువంటి పురోగతి లేదు.

**పోరుమామిళ్ల - మేజర్ న్యూస్**

కడప - విజయవాడకు వెళ్లే ప్రధాన రహదారిలోని పోరుమామిళ్ల పట్టణం సుందరీకరణ కొరకు గత వైసిపి ప్రభుత్వం లో నాలుగు లైన్ల రహదారి కి రూ.25 కోట్లతో టెండర్ పిలవడం జరిగింది. ఈ టెండర్ తాళ్ల పొద్దుటూరుకు చెందిన ఎం సి అంకిరెడ్డి అండ్ కో వారికి రావడం జరిగింది. 2022 సంవత్సరంలో ఈ వర్కు మొదలు పెట్టారు. రంగసముద్రం పంచాయతీలోని ఫైర్ ఆఫీస్ నుండి పట్టణంలోని మలకత్వ వరకు నాలుగు లైన్ల రోడ్డు వేయవలసి ఉంది. పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు మధ్యలో డివైడర్, రోడ్డుకు ఇరువైపులా సిమెంట్ రోడ్డు, ఫుట్ పాత్ మరియు డ్రైనేజీ కాలువ వేయవలసి ఉంది. ప్రస్తుతము పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి స్టేట్ బ్యాంక్ మరియు దేశాయి మహల్ సెంటర్

మిగతా 2పేజీలో

# ఎమ్మెల్యే చైతన్య జోరు



**నియోజక వర్గాన్ని చుట్టేస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి**

**జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలసి నిత్యం మహానాడు పనుల పరిశీలన**

**రాష్ట్ర నాయకులు వచ్చేలోపు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్ణయం**

**ఆ తరువాత అధిష్టానం సూచనలకు అనుగుణంగా మార్చుకునే అవకాశం**

**కీలకమైన ట్రాఫిక్ నియంత్రణపై స్థానిక పోలీస్ అధికారులతో సమీక్ష**

మిగతా 2పేజీలో



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి జోరుమీదున్నారు. నియోజక వర్గాన్ని సుడిగాలిలా చుట్టేస్తున్నారు. నిత్యం ఏదోక మండలంలో ప్రజలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో.. అధికారులతో సమీక్షల్లో పాల్గొంటూనే టీడీపీ అధిష్టానం అప్పగించిన మహానాడు పనుల్లో బిజీగా ఉన్నారు. నాలుగు రోజులుగా పబ్బాపురం మహానాడు ప్రాంగణ భూముల ఎత్తుపల్లాల చదును, జంగిల్ క్లియరెన్స్ చేయిస్తున్నారు. ఇందులో స్థానిక నేతలను భాగస్వామ్యం చేయడంతో మహానాడు మా.. పండుగ అనే భావన పార్టీ శ్రేణుల్లో కలుగుతోంది. స్వయంగా పాల్గొంటున్నారు. ట్రాఫిక్ పరంగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ అధికారులతో చర్చించారు. మహానాడు నిర్వహణ, ఏర్పాట్లతో రంగంలోకి దిగేందుకు రాష్ట్ర నాయకులు నేడో.. రేపో కడపకు రానున్నారు. వారు వచ్చే లోపు జాప్యం జరగకుండా ముందస్తు మౌళిక, క్షేత్రస్థాయి వసతులు కల్పించేందుకు పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు)తో కలిసి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## కొప్పర్తిని అత్యున్నత పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దుతాం

.. వార్త 2పేజీలో

## శ్రీ వీరబ్రహ్మం నామస్మరణతో మారు మోగిన మఠం

.. వార్త 4 పేజీలో

## జూదానికి
# అడ్డుకట్టపడేనా..!





**ఎర్రగుంట్ల, కలమల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జోరుగా పేకాట జూదం..?**

**పేకాట జూదం పై ప్రత్యేక నివాపెట్టిన కడప ఎస్బిఐ టీం**

**ఇటీవల ఎర్రగుంట్ల ఓ పేకాట స్థావరంపై ఎస్బిఐ బృందం దాడి**

**ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల, కలమల్ల ప్రాంతాలలో పేకాట జూదం జోరుగా సాగుతోందని విశ్వసనీయ సమాచారం. పేకాట స్తవరాలపై ఎస్బిఐ బృందం ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. అందులో భాగం గానే ఇటీవల ఎర్రగుంట్లలో ఓ పాడిపడ్డ పాలిష్ మిషన్‌లో పేకాట ఆడుతున్న జూదరులపై కడప ఎస్బిఐ బృందం దాడి చేసిన విషయము తెలిసిందే. ఇటీవల కాలంలో ఎర్రగుంట్ల పరిధిలో పేకాట చాప కింద నీరు లాగా జోరుగా సాగుతుంది.

**అడపదడప దాడులు...**

స్థానిక పోలీస్ అధికారులు మాత్రం అడపాదడపా దాడులు చేస్తూ అరెస్టులు చేస్తూ వస్తున్నారు. ఇప్పటి వరకు యర్రగుంట్ల లో 21 పేకాట కేసు నమోదు కాగ, మట్కా 10 కేసులు నమోదు అయినవి. అయినా వీటిని పూర్తిగా నియంత్రణ చేయడంలో తెలుస్తోంది. ఇప్పటికే కొందరు అధికారం ముసుగులో పేకాట మట్కా లాంటి జూదాలను సాగిస్తున్నారని

.. మిగతా 2పేజీలో

## నీటి ఎద్దడి...
# తలెత్తకుండా చర్యలు



వార్త 2పేజీలో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
గురువారం
08 మే 2025

## ఆ రోడ్డుకు.. మోక్షం లేదా?

(మొదటి పేజీ తరువాయి)



నుండి సాయిబాబా గుడి వరకు అక్కడక్కడ రోడ్డు మధ్యలో డివైడర్, ఇరువైపుల సిమెంట్ రోడ్డు వేశారు. వేసిన సిమెంట్ రోడ్డు కూడా నాస రకంగా ఉందని అలాగే అక్కడక్కడ కంకర బయటికి దర్శనం వస్తుంది. ఎన్నికలకు ముందు కాంట్రాక్టర్ బిల్లు రాలేదని ఆ వర్కును మధ్యలో ఆపివేయడం జరిగింది.అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజులు లోపు ఈ నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది. కానీ దాదాపు పది నెలలు కావస్తున్నా ఈ వర్క్ ఇంతవరకు మొదలు కాలేదని ప్రజలు అనుకుంటున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టర్ టిడిపి వారికి అందుబాటులోకి రావడం లేదని సమాచారం. ప్రస్తుతం పట్టణంలో రెండు చోట్ల విద్యుత్ ట్రాన్ఫార్మర్లు రోడ్డుకు మధ్యలో ఉండి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నాయి. ఈ విషయంపై ప్రజా సంఘాలు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లను ఫలితం కనిపించలేదు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రభుత్వాసుపత్రి వరకు కార్లను రోడ్డుపై పెట్టడం జరిగింది. అలాగే పట్టణంలో అక్కడక్కడ ఫిక్సడ్ తోపుడు బండ్లు రోడ్డుపైనే దర్శనం ఇస్తుంటాయి. రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాకపోవడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. పొరపాటున ఏదైనా భారీ వాహనం రోడ్డుపై నిలబడితే ట్రాఫిక్ సమస్య చెప్పనవసరం లేదు. సిమెంట్ రోడ్డు, డివైడర్ మధ్యలో పూల చెట్లు, లైటింగ్ సిస్టం, ఇరువైపులఫుట్ పాత్ మరియు డ్రైనేజీ కాలువ పూర్తయితే పట్టణం సుందరీ కారణంగా ఉంటుంది. ఈ రోడ్డుపై తెలుగుదేశం పార్టీ నాయకులు దృష్టి పెట్టి వీలైనంత త్వరలో మొదలుపెట్టి పూర్తి చేస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## జూదానికి అడ్డుకట్టపడేనా...?

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి

**గతంలో ఓ కళ్యాణ మండపంలో ఎస్బీఐ టీం దాడి...**

గతంలో కూడా ఓ కళ్యాణ మండపంలో పేకాట ఆడుతుండగా ఎస్బిఐ అధికారులు దాడులు చేసి పెద్ద మొత్తంలో అమౌంట్ను స్వాధీనం చేసుకొని పలువురు అరెస్ట్ చేసినట్లు తెలిసిందే. కలమల్ల పరిధిలో సమీపంలో జమ్మలమడుగు పొద్దుటూరు ఉండటముతో ఆయా ప్రాంతాల నుంచి పేకాట రాయుళ్లు కొండల చెట్ల కింద పొలాల్లో చెట్ల కింద స్థావరాలు ఏర్పరచుకొని పైకాటను జోరుగా సాగిస్తున్నారు. ఇక్కడ అధికారులు చూసి చూడంగానే వివరిస్తుండడంతో పేకాట ఇచ్చలవిడిగా జరుగుతుందని విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. దీనిపైన జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిగా పెట్టాల్సిన అవసరము ఎంతైనా ఉంది. ఈ జూదాలకు అలవాటు పడిన కొందరు అమాయకులు కుటుంబాలు రోడ్డున పడే ఉన్నాయి జీవితాలను కూడా సర్వనాశనం చేసుకుంటూ ఉన్నట్లు తెలుస్తోంది.

## కన్సల్టెన్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన కడప జిల్లా ఉపాధ్యక్షుడు



తొండూరు మేజర్‌న్యూస్ : వేవ్ పాత్ టెక్నాలజీస్ ట్రైనింగ్ డెవలప్మెంట్ కన్సల్టెన్సీ కార్యాలయాన్ని సిరిపిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తీర్నాతి పవన్ నాయుడు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కడప జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ వేర్ హౌస్ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్‌రెడ్డిలు బుధవారం పాల్గొని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు.

# ఎమ్మెల్యే చైతన్య జోరు!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** ఈనెల 27, 28, 29 తేదిలలో కడపలో నిర్వహించతలపెట్టిన మహానాడుకు ఆపార్టీ అధిష్టానం భారీ ఏర్పాట్లు చేస్తోంది. నగర సమీపంలోని చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని పబ్బాపురం వద్ద 140 ఎకరాల స్థల ప్రాంగణాన్ని ఎంపిక చేశారు. ఈనెల 7న భూమి పూజ నిర్వహించనున్నట్లు మొదట అధిష్టానం ప్రకటించింది. అయితే మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతితో భూమి పూజా కార్యక్రమాన్ని వాయిదా వేశారు. కానీ మహా సంబురం మహానాడు కార్యక్రమానికి గడువు ముంచుకొస్తుండటంతో భూమి చదును, జంగిల్ క్లియరెన్స్ కొనసాగుతోంది. సమయం వృథా కాకుండా.. పనుల్లో జాప్యం జరగకుండా ఉండేందుకు పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు)తో కలిసి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దగ్గరుండి పనులు చేపడుతున్నారు. కడప ఎమ్మెల్యే ఆర్ మాధవీరెడ్డి సైతం పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తూ ఉన్నారు. 25వేల మంది పార్టీ ప్రతినిధులు, 5-6 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు అనువుగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కడప మహానాడును టీడీపీ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఈ విషయాన్ని చెప్పారు. దీంతో జిల్లా నేతలకు ఇది సవాల్‌గా మారింది. పబ్బాపురం పరిసరాల్లోని 140 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. ఈ ప్రాంగణ స్థలం కమలాపురం నియోజకవర్గంలో ఉండటంతో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిపై బాధ్యత పెరిగింది. అందుకే ఆయన ప్రతిరోజు సభస్థలాన్ని పరిశీలించి స్థానిక నేతలకు, కార్యకర్తలకు పనులను పురమాయిస్తున్నారు. కమలాపురం నియోజకవర్గంలోని పలువురు ద్వితీయ శ్రేణి నేతలు స్వయంగా పనుల్లో పాల్గొంటున్నారు. ఈ మహానాడు మా పండుగ అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. త్వరలో సభా వేదిక నిర్మాణానికి భూమి పూజ జరగనుంది. టెక్నికల్ బృందం కడపకు రానుంది. అదేవిధంగా పలువురు రాష్ట్రనాయకులు కడపలోనే మకాం వేసి పనులు పర్యవేక్షించే అవకాశం ఉంది. అయితే ఆలోపే క్షేత్రస్థాయిలో పూర్తి చేయాల్సిన పనులపై పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే చైతన్యలు దృష్టిసారించారు. నిత్యం పనులు పర్యవేక్షిస్తూ పనుల్లో వేగం పెంచుతున్నారు. మహానాడు సభ, భోజన వసతులు, పార్కింగ్ ప్రదేశాలు ఏ ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే దానిపై ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి పూర్తిస్థాయిలో చర్చిస్తున్నారు. మంగళవారం నియోజక వర్గ పోలీస్ ఉన్నతాధికారులతో ట్రాఫిక్ ఏర్పాట్లపై బిల్టప్ సమీపంలోని పుత్తా ఎస్టేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోవాలి అనే విషయంపై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర నేతలు వచ్చేలోపు ఒక నిర్దిష్టమైన ప్రణాళికను సిద్ధం చేసి వారి ముందుంచాలని ఎమ్మెల్యే చైతన్య భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పనుల్లో వేగం పెరగడంతో పాటు మార్పులు..చేర్పులు చేసుకుంటూ ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. బుధవారం ఉదయం కూడా ఎమ్మెల్యే పుత్తా చైతన్య నేరుగా పనులు జరుగుతున్న ప్రాంగణానికి చేరుకుని సమీక్షించారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవితో కలిసి పరిశీలించారు. అనంతరం కొప్పర్తి పారిశ్రామిక వాడకు చేరుకుని ఎంఎస్ఎంఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మహానాడు మొదటి రెండు రోజులు టీడీపీ ప్రతినిధులతో సమావేశాలు, సమీక్షలు జరుగుతాయి. ఈ సమావేశాలకు రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలతో పాటు గల్ఫ్ నుంచి దాదాపు 25వేల మందికిపైగా ప్రతినిధులు హాజరవుతారని అధిష్టానం చెబుతోంది. ఇంక మహానాడు చివరి రోజు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొట్టమొదటి సారి కడపలో మహానాడు నిర్వహిస్తుండటంతో బహిరంగ సభ 5-6 లక్షల మందికి తగ్గకుండా పెద్ద ఎత్తున నిర్వహించాలని అధిష్టానం భావిస్తోంది. దీనికి తగ్గట్టు ఏర్పాట్లు మొదలయ్యాయి. ఏదిఏమైనప్పటికీ ఎమ్మెల్యే చైతన్య రెడ్డి ముందు చూపు, చొరవతో మహానాడు పనులను తన బాధ్యతగా స్వీకరించి అడుగులేస్తున్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

### డ్వామా అనుబంధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** వేసవిలో జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ కాల పనుల పురోగతిపై జేసీ అదితిసింగ్ తో కలిసి... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవి సీజన్ లో జిల్లాలో ఎక్కడా నీటికొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెంపుడు జీవాలకు ఎలాంటి తాగునీటికొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా.. సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతర్భాగమైన ఉద్యాన, ప్రకృతి సాగు, పాడి, మత్స్య సంపదను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా.. ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రధానంగా ఎంపిడివోలు, ఏపీవోలు వారు పనిచేసే మండలాల్లోనే నివాసం ఉంటూ.. ఉద్యోగ విధులను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను ప్రాధాన్యత మేరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది చివరి నాటికి 60 వేల ఎకరాల్లో ఉద్యాన మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఉద్యాన శాఖ అధికారులు, ఏపీఎంఐపి, పీఆర్ అధికారుల సమన్వయంతో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. అలాగే వచ్చే ఏడాదిలోపు లక్ష ఎకరాలను సాగుబడిలోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో లేబర్ కంపోనెంట్ ను పెంచాలన్నారు. అవసరం ఉన్న ప్రాధాన్య పనులకు ఉపాధి కూలీలను సద్వినియోగం చేయాలన్నారు. ఉద్యాన పంటల సాగుకు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం.. అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి.. లక్ష్యాన్ని ఛేదించాలన్నారు. రానున్న మూడు నెలల్లో.. ఎంపిక చేసిన 100 గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు... 60 శాతం పైగా ఉద్యనసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. సంవర్ధక వైపు మళ్లించేందుకు.. సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంతేకాకుండా.. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ.. గ్రామసభలు నిర్వహించాలన్నారు. అందులో రైతులు ఆసక్తి చూపే ఉద్యాన పంట రకాలు, ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారు.. అన్న వివరాలను సేకరించి.. జిల్లాలో ఉద్యాన సాగుబడికి పెంచాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు, పీఆర్ ఎస్.ఈ. శ్రీనివాసులు రెడ్డి, ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ డ్వామా ఎపిడీలు, ఏపివోలు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# హియరింగ్ కేర్ పై అవగాహన కార్యక్రమం

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : నిహార్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హియర్జాప్ హియరింగ్ సొల్యూషన్స్ సహకారంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో హియరింగ్ హెల్త్ పై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ విషయాన్ని డాక్టర్ సయ్యద్ మహమ్మద్ మెడికల్ హెల్త్ డాక్టర్, నిహార్ హెల్త్ ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం వినికిడి సమస్యలను ముందస్తుగా గుర్తించడం, సమర్థవంతంగా నిర్వహించడంపై దృష్టి సారించిందని తెలిపారు. 60 మందికి పైగా విద్యార్థులు వినికిడి స్క్రీనింగ్‌కు లోనయ్యారు. వినికిడి సంరక్షణ,రెగ్యులర్ చెకప్ ప్రాముఖ్యతపై ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించబడింది. ఆధునిక వినికిడి పరిష్కారాలపై ప్రత్యేక అవగాహన కల్పించబడింది. ఆరోగ్యకరమైన వినికిడి, మెరుగైన జీవితం అనే సందేశాన్ని విద్యార్థులందరితో పంచుకున్నారు.



# అకడమిక్ కన్సల్టెంట్ నాగరాజును విధుల నుండి తొలగించాం

## వై.వి.యూ. అధికారులు

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** లైంగిక వేధింపులతో బుసకొట్టిన నాగరాజు విద్యార్థిని ఫిర్యాదు. అతనిపై చర్యలు తీసుకోవాలి.టి.ఎన్ఎస్ఎఫ్. డిమాండ్ అనే వార్త కథనం పై చింతిస్తున్నామని వై.వి.యూ ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ పి. సరిత పేర్కొన్నారు. విద్యార్థినిపై లైంగిక వేధింపుల విషయంపై సదరు హెచ్.డి.ఓ.కి తెలిపిన వెంటనే అకడమిక్ కన్సల్టెంట్ నాగరాజును విధుల నుండి తొలగించామని హెచ్.డి.ఓ. పర్యవేక్షణ లోపం ఇందులో ఏమాత్రం లేదని విశ్వవిద్యాలయ విద్యార్థులకు అసౌకర్యం కలిగించే వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారని ఆమె తెలిపారు. అలాగే విద్యార్థుల శ్రేయస్సే విశ్వవిద్యాలయ అధికారుల ప్రధాన లక్ష్యమన్నారు.
**గమనిక:** అకడమిక్ కన్సల్టెంట్ నాగరాజు ఫోటో ప్రక్కన హెచ్.డి.ఓ. ఫోటో పొర పాటున ప్రచురించడంలో పత్రిక తరఫున చింతిస్తున్నాం..

# గ్రామ రెవెన్యూ సంఘాల ఏర్పాటు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప అధ్యక్షులు సమక్షంలో జిల్లా పులివెందుల డివిజన్ పులివెందుల మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అధ్యక్షుడు సి రామాంజనేయులు ఉపాధ్యక్షుడు బి. మార్క్, సెక్రెటరీ బాబు, ట్రెజరర్ ఏకాశి ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మెన్ పిచ్చి పాటి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ భార్గవి, ఈసీ మెంబర్ మెన్ షేక్ మొహమ్మద్ రఫీ, సెక్రటరీ ఉమెన్ భవ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ పర్వతం అంకన్న, పబ్లిసిటీ సెక్రటరీ కొర్రపాటు ఓబులేసు ఈ విధంగా పులివెందుల మండలంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

# ప్రకృతి వ్యవసాయ వల్ల అధిక దిగుబడితో లాభాలు పొందవచ్చు

## సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు




**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం పుట్టాయపల్లి గ్రామంలో నీ బుధవారం పత్తి పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు.బద్వేల్ మండల వ్యవసాయ అధికారి కే.చంద్ర మోహన్ రెడ్డితో కలిసి పరిశీలించి రైతులతో చర్చించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సహకారం తోనవధాన్య విత్తనాల కిట్స్ ను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.వేసవిలో సాగు చేసిన పెసర ,మినుము , పత్తి పంట లను ఈ పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలి.పత్తి క్వింటాలుకు రూ.7500 కు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ పంటకు పారా విల్ట్ (కుళ్ళు రోగం) గమనించడం జరిగింది..నివారణకు 13.0.45 అనే ఎరువు ను లీటర్ నీటికి 10 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి..అలాగే రెడ్ లీఫ్ (ఎర్రాకు) గమనించడం జరిగింది. మెగ్నీషియం లోపం వలన ఆకు ఎరుపు రంగు గా మారి రాలిపోతుంది. నివారణకు లీటరు నీటికి 10 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి. సుస్థిర భూసారాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రైతులకు తెలిపారు. నవ ధాన్య సాగు (వివిధ రకాల విత్తనాలు) సాగు ఎంత గానో దోహద పడుతుంది.కావున రైతు సోదరులు పచ్చి రొట్ట విత్తనాలు తోపాటు ఇతర పప్పు దినుసులు, చిరుధాన్యాలు, నూనె గింజలు కూడా కలిపి సాగు చేసి పూత దశలో భూమిలో కలియ దున్నితే భూమి సారవంతం అవుతుంది రైతులకు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వాసవీ మాత జయంతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మెయిన్ బజార్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో బుధవారం ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మహాప్రాకార ప్రదక్షిణం, తదుపరి చండీహోమం, పంచామృతాభిషేకం, సహస్ర నామ కుంకుమార్చన, 12 గంటలకు పూర్ణాహుతి జరుగుతుందని వివరించారు. తదుపరి సాయత్రం 7 గంటలకు 102 మంది ఆర్యవైశ్య సుహాసినులచే శ్రీవాసవిమాతకు లక్ష కుంకుమార్చన జరుగుతుందని తెలిపారు. కావున భక్తాదులందరూ ఈ పూజా కార్యక్రమ ములలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవిమాత అనుగ్రహము పొందవలసినదిగా కోరారు.

# అందుబాటులో ఉచిత న్యాయ సేవలు

## రెండవ అదనపు జిల్లా జడ్జి సత్యకుమారి




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) ద్వారా అందరికీ అందుబాటులో ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ప్రొద్దుటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి కె. సత్య కుమారి అన్నారు బుధవారం సాయంత్రం మండల పరిధిలోని కుమ్మర పల్లె గ్రామంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సదస్సులో రెండవ అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రజల్లో న్యాయం యొక్క అవగాహన పెంపొందించి ఉచిత న్యాయ సేవలు సహాయాన్ని వివరించారు న్యాయ సేవాధికార చట్టం తదితర అంశాలను వివరించారు వివాదాలను సామరస్యంగా పరిష్కరించడం కోసం లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ప్రొద్దుటూరు డిఎస్పి పి.భావన మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు దీనిపై అవగాహన పెంచుకుంటే వాటి బారిన పడకుండా ఉంటామన్నారు విలువైన వస్తువులు చోరీకి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఎవరైనా అనుమాన స్పందగా సంచరించిన సమస్యలు వచ్చినప్పుడు పోలీసు వారి దృష్టికి తీసుకురావాలన్నారు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండేందుకు కరపత్రాలను విడుదల చేశారు ఈ సమావేశంలో ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మద్దిలేటి ఎస్ఐ వెంకటరమణ న్యాయవాదులు లక్ష్మీదేవి మోహతాబ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ లోన్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండండి




**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.నాగరాజు, మహిళా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి దేవి అధ్యక్షతన 30 ఆంధ్ర బెటాలియన్ ఎన్ సీసీ కడప నందు కల్నల్ సూర్య నారాయణ మూర్తి సహకారంతో సైబర్ క్రైమ్, సోషల్ మీడియా అవగాహన, నివారణలో భాగంగా బుదవారం అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచ మొత్తం సైబర్ క్రైమ్ రూపంలోనే ఎక్కువ మోసాలు జరుగుతున్నవి. ఎక్కువగా మహిళలను టార్గెట్ చేసి మో సాలు చేస్తున్నారు. సైబర్ మోసాలు వల్ల మోసపోయిన బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియకుండా మదనపడుతూ, మానసికంగా నలిగిపోతూ, ఆత్మ హత్యా ప్రయత్నము కూడా చేస్తున్నారన్నారు. ఈ కేవైసీ, ఆధార్ అప్డేట్, బ్యాంకు నుండి కాల్ చేస్తున్నామని చెప్పి కాల్ చేసే అపరిచితులకు దయచేసి ఓటిపిని చెప్పకూడదు. బ్యాంకు వారు ఎప్పుడు కూడా అటువంటి కాల్స్, మెసేజెస్ చేయరన్నారు. ఇలాంటి సమయంలో ఇంకిత జ్ఞానం తో అలోచించి నివారించాలన్నారు. సైబర్ క్రైమ్ బాధితులకు సత్వర న్యాయం చేయాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంకు అధికారులను, టెలికాం ఆపరేటర్ అధికారులను ఆహ్వానించి వారిని కూడా భాగస్వాములను చేస్తున్నామన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాలలో జీవనోపాదుల ఏర్పాటుకు అర్థిక సాయం

## రీజినల్ హెడ్ శ్రీమతి లక్ష్మీ తులసి వెల్లడి.. మహిళలకి వివిధ పథకాలకు కింద 18 కోట్ల రుణాలు




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బిజివేముల వీరారెడ్డి వ్యవసాయ కళాశాల సెమినార్ హాల్ లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో బుధవారం అగ్రి రైజ్ ఔట్ రీచ్ కార్యక్రమం(రైతులు, డ్వాక్రా మహిళలు, ప్రజలు కు చేరువ ) నిర్వహించడం జరిగింది.సదరు బ్యాంకు రీజినల్ హెడ్ శ్రీమతి ఏ. లక్ష్మి తులసి ఆధ్వర్యలో ఈ కార్యక్రమం నిర్వహించారు . అదేవిధంగా జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ పథక సంచాలకులు ఆనంద నాయక్, మెప్మ పిడి కిరణ్ కుమార్, బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ, డి డి ఎం నాబార్డ్ శ్రీ విజయ విహారి, బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి,నియోజక వర్గ వెలుగు ఏపీయంలు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్లు ,మెప్మ సిబ్బంది రైతులు డ్వాక్రా మహిళలు ఇందులో పాల్గొన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో జీవనోపాదుల ఏర్పాటుకు, యూనిట్స్ నెలకొల్పుటకు అర్థిక సాయం అందించుటకు సిద్దంగా ఉన్నామని రీజినల్ హెడ్ లక్ష్మి తులసి తెలిపారు. కిసాన్ డ్రోన్ వ్యవసాయ శాఖ సహకారంతో పంపిణీకి కూడా యూనియన్ బ్యాంక్ సంసిద్ధత వ్యక్తం చేయడం జరిగింది. మహిళలకి వివిధ పథకాలకు కింద ఆర్థిక లబ్ధి కి రుణాలు సుమారు రూ .18 కోట్లకు మెగా చెక్ లు పంపిణీ చేయడం జరిగింది. వివిధ అంశాలపై మహిళలకు,రైతులకు వక్తలు అవగాహన కల్పించడం జరిగింది.యూనియన్ బ్యాంక్ సేవలను వక్తలు ప్రశంసించారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న కారు

## గాయాలు పాలైన ద్విచక్ర వాహనదారుడు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** కడప తాడిపత్రి జాతీయ రహదారిలో వల్లూరు నుంచి కమలాపురం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం కుమారనిపల్లి సబ్ స్టేషన్ దగ్గర యు టర్న్ తీసుకుంటున్న సమయంలో అతివేగంగా కమలాపురం వైపు నుంచి కడప వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం జరిగింది, ద్విచక్ర వాహనదారుడు కి గాయాలు, ద్విచక్ర వాహనదారుడు వల్లూరు గ్రామవాసి శ్రీను గా గుర్తించి స్థానికులు వైద్య నిమిత్తము 108 ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు..

## ప్రకటన

కడప జిల్లా కమలాపురం మండలం మీరాపురం గ్రామములో వెలసిన శ్రీ సీతా రామ లక్ష్మణ హనుమంత స్వామి దేవాలయం దేవదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలుబడిన 7 రోజుల లోపల కడప జిల్లా దేవాదాయ అధికారికి లిఖితపూర్వకముగా తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి. శివయ్య ప్రకటనలో తెలియజేసినారు.

## ప్రకటన

కడప జిల్లా కమలాపురం మండలం సి.గోపులాపురం గ్రామంలో వెలసిన శ్రీ పటాభి రామచంద్ర స్వామి దేవాలయం దేవాదాయ శాఖ చట్టం 30/87 పకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువబడిన 7 రోజుల లోపల కడప జిల్లా దేవాదాయ అధికారికి లిఖితపూర్వకముగా తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి. శివయ్య ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# కొప్పర్తిని అత్యున్నత పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దుతాం

### అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయి
### కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగా కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక వాడను అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. బుధవారం కొప్పర్తిలో ఎంఎస్ ఎంఈ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ కొప్పర్తికి అన్ని రకాల ట్రాన్స్ పోర్ట్ సదుపాయం ఉందని, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందువల్ల పారిశ్రామికవేత్తలు కొప్పర్తిలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. ఇప్పటికే చిన్న పరిశ్రమలకు అనుకూలంగా మూడు ఎకరాలలో 2వేల ఎస్ ఎఫ్ టీ రూములు సిద్ధం చేశామన్నారు. ఎంఎస్ ఎంఈల ఏర్పాటుకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నా సంకల్పంతో మంత్రి చంద్రబాబు నాయుడు అడుగులేస్తున్నారని ఎమ్మెల్యే చైతన్య రెడ్డి చెప్పారు. పీ 4 మోడల్ విధానంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సీఎం ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఫస్ట్ పార్క్ 105 ఎకరాల్లోని ఫ్లాట్లు ఫుల్ అయ్యాయి. మరో ఏడాదిలోపు 114 ఎకరాలలో వంద ఫ్లాట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని, పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే చైతన్య రెడ్డి కోరారు.

# శేష వాహనం సేవలో అగస్త్యేశ్వర స్వామి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో నవాహ్నిక దీక్షతో అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరు గుతున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు స్వామి, అమ్మవార్లకు శేష వాహన సేవ నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామి వారికి మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు, గవ్యాంతర పూజలు, మండప పూజలు, దీక్షా హెూమాలు, గ్రామ బలిహరణ, సాయంత్రం మండప పూజలు, దీక్షాహెూమం, గ్రామ బలిహరణ, ఉత్సవ మూర్తులు పురవీధులలో శేష వాహనంపై గ్రామోత్సవం, శ్రీ నటరాజ కళాక్షేత్రం వారిచే 40 మంది చిన్నారులచే కూచిపూడి మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శన నాట్య విశారద పి. మొహియద్దీన్ ఖాన్ వారిచే కార్యక్రమాలు చాలా ఘనంగా జరిగాయి. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మ వారి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డి పల్లెలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పల్లెనిద్ర

**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నారెడ్డిపల్లి హరిజనవాడ గ్రామంలో బుధవారం రాత్రి పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి గ్రామాలలో వేసవికాలంలో మిద్దెల మీద నిద్ర పోతున్నప్పుడు దొంగల నుండి జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే సమాచారం ఇవ్వాలని చిన్న పిల్లలకు టూవీలర్ బైక్ లు ఇవ్వవద్దని ఎలిమెంట్ ప్రతి ఒక్కరూ కచ్చితంగా వినియోగించుకోవాలని లేనియెడల మన ప్రాణాలకే ప్రమాదమని గ్రామ ప్రజలను ఉద్దేశించి తెలిపారు అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగులు అలాంటివి వేసవికాలంలో పిల్లలకి పాఠశాలలో కాలేజీ ఉండవు కాబట్టి వాటి మీద దృష్టి ఎక్కువగా ఉంటుంది కావున తల్లిదండ్రులు గమనించి జాగ్రత్త పడాలని బెట్టింగులు బారిన పడకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో కలసపాడు పోలీసులు భాస్కర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# త్రేతాయుగపుఆనవాళ్లు... వెల్లాల బ్రహ్మోత్సవాలు

### నేటి నుంచి శ్రీ చెన్నకేశవ సంజీవరాయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ఇతిహాసపు మూలాల్లో రాజులు, చక్రవర్తులచేత రంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరిపించుకున్నవెల్లాల శ్రీ చెన్నకేశవ,సంజీవరాయస్వామి ఆలయంలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి త్రేతాయుగపు చరిత్ర రాజుల కాలంలో నిర్మించిన ఆలయ ప్రాశస్త్యం స్వామి వార్ల బ్రహ్మోత్సవాల వైభవం కనిపిస్తాయి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి రోజుకు ఒక వాహన సేవల్లో దర్శనమిస్తూ మహిమాన్వితమైన శ్రీ సంజీవరాయ స్వామి భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచారు త్రేతాయుగపు కాలంలో రామ రావణ సంగ్రామ సమయంలో లక్ష్మణుడు మూర్ఛ చెందగా శ్రీరామచంద్రుని ఆజ్ఞ మేరకు శ్రీ ఆంజనేయ స్వామి సంజీవని మూలిక కోసం బయలుదేరినే స్వామి వారికి సంధ్యా సమయం కావడంతోకాసేపు వెల్లాలప్రాంతంలో కాసేపు ఆగారని చరిత్రకు ఆనవాళ్లుగా తెలుస్తోంది స్వామివారి నోటి మాట ఆ గ్రామానికి వెల్లాల అనే పేరుతో పాటు మహా పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచింది సంజీవిని పర్వత అన్వేషణలో ఇక్కడికి వచ్చిన శ్రీ ఆంజనేయస్వామి శ్రీసంజీవరాయ స్వామిగా పూజలు అందుకుంటున్నారు తదనంతరం ఇక్కడి శాసనాల ఆధారంగా15వ శతాబ్దంలో హనుమత్ మల్లు అనే యాదవరాజు ఈ ఆలయంనిర్మించారు ఆ రాజు ఒక మారు తన పరివారంతో కుందూనది పరిసర ప్రాంతాలకు వేటకు బయలుదేరారు మార్గమధ్యలో అనారోగ్యానికి గురై అక్కడే కొద్దిరోజులు బస చేయగా ఒకనాడు స్వప్నంలో ఆ రాజుకు శ్రీ ఆంజనేయ స్వామి సాక్షాత్కరించి కుందూనదిలోని విగ్రహాలను ఒడ్డుకు చేర్చి ప్రతిష్టించి నిత్య పూజలు నిర్వహించమని కలిగిన కష్టాలు బాధలు తొలగిపోతాయని ప్రజలు సుఖ సౌఖ్యాలతో జీవిస్తారని తెలిపి అదృశ్యమయ్యాడు మరుసటి రోజు ఆ రాజు కుందూనదిలో తన పరివారంతో వేదికగా శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాలు బయలు పడడం ఆ విగ్రహాలను ఒడ్డుకు చేర్చి ప్రతిష్టించడం జరిగింది అప్పటినుంచి ఇప్పటివరకు నిత్య పూజాదికార్యక్రమాలు జరుగుతున్నాయి

### 8 నుంచి బ్రహ్మోత్సవాలు

వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి వారి వార్షిక నివాహ్నిక బ్రహ్మోత్సవాలు ఈనెల 8న గురువారం ఉదయం ఉత్సవంగా స్నపనము సాయంత్రం అంకురార్పణం, ధ్వజ రోహణం తో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి 9న శుక్రవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం రాత్రి స్వామివారి శేష వాహనం10, శనివారంఉదయంపల్లకి సేవ రాత్రిసింహ వాహనం11న ఆదివారం ఉదయం పల్లకి సేవ సాయంత్రం5గంటలకు శ్రీ నృసింహ జయంతిశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గ్రామోత్సవం రాత్రి హనుమంతోత్సవం12న సోమవారం ఉదయం



పల్లకి సేవ రాత్రి గరుడోత్సవం శ్రీ నటరాజ కళాక్షేత్రం ప్రొద్దుటూరు వారిచే సాంస్కృతిక నృత్య ప్రదర్శన 13న మంగళవారం ఉదయం పల్లకి సేవ రాత్రి గజవాహనం 14న బుధవారం ఉదయం 11 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం రాత్రి స్వామివారికి ఒంటె వాహన సేవ 15న గురువారం ఉదయం పల్లకి సేవ రాత్రి అశ్వాహనం16న శుక్రవారం ఉదయం వసంతోత్సవం హంస వాహనం స్వామివారికి చక్రస్నానం ధ్వజ అవరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి

### చలవ పందిళ్లు భక్తులకు అన్నదానం

### 14న రాష్ట్రస్థాయి సీనియర్స్ వృషభ రాజముల బల ప్రదర్శన



బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు బ్రహ్మోత్సవాములఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కెవి రమణ తెలిపారు చలవ పందిళు తాగునీరు భక్తులకు అన్నదానం తదితర సౌకర్యాలను కల్పిస్తామన్నారు స్వామి వార్ల దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు పడకుండా క్యూ లైన్ ఏర్పాట్లు చేశామన్నారు 14న బుధవారం శ్రీదేవి భూదేవి సమేతచెన్నకేశవ స్వామి రథోత్సవాన్ని పుష్కరించుకొని రాష్ట్రస్థాయి సీనియర్స్ వృషభరాజముల బల ప్రదర్శనఏర్పాటు చేశారు ఇందులో గెలుపొందిన వృషభరాజములకు ప్రధమ రూ1,11,000( లక్ష పదకొండు వేలు) రెండవ బహుమతి రూ75,000 వేలు తృతీయ బహుమతి రూ50,000 వేలు చతుర్థబహుమతిరూ10,000 వేలు దాతల సహకారంతోఅందజేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ వీరబ్రహ్మం నామస్మరణతో మారు మోగిన మఠం

### దీక్షాబంధన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన బ్రహ్మంగారు - భారీగా తరలివచ్చిన భక్తులు

### దర్శనానికి వచ్చు భక్తులకు మజ్జిగ చల్లని నీళ్లు వితరణ - పలుచోట్ల అన్నదాన సత్రముల ద్వారా అన్నదాన వితరణ




**బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్:** కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332 వ ఆరాధన గురుపూజ మహెూత్సవాలలో భాగంగా స్వామివారు సజీవ సమాధి నిష్ట వహించిన వైశాఖ శుద్ధ దశమి రోజున స్వామివారు దర్శనాని కోసం భక్తులు బారులు తీరారు జై వీర బ్రహ్మ జై గోవింద మాంబజై నామస్మరణతో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం మారుమోగింది ప్రాత కాలం నుండి సుప్రభాత సేవలు ప్రత్యేక అభిషేకాలతో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి స్వామి వారి దీక్ష ధరించిన భక్తులకు ప్రత్యేక వసతులతో దీక్ష విరమణ కార్యక్రమాన్ని చేపట్టారు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి బ్రహ్మంగారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు సజీవ సమాధినిష్ట వహించిన పవిత్ర సుధినం నాడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు భక్తులకు దీక్ష బంధన అలంకరణలో ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు స్వామి వారు దర్శనం కోసం వచ్చిన భక్తులకు క్యూలైన్లలో మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆధ్వర్యంలో అన్ని వసతులతో మజ్జిగ ప్యాకెట్లను చల్లటి నీటిని జ్యూస్ ను అందించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి కూచిపూడి భరతనాట్యాలతో పాటు రాత్రి సప్ప భారతి భాగవతి కారినిచే హరికథా కాలక్షేపాన్ని ఏర్పాటు చేశారు స్వామివారు నరనంది వాహనంపై రాత్రికి గ్రామోత్సవముగా కందిమల్లాయపల్లె పురవీధుల గుండా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి ఎప్పటికప్పుడు దగ్గరుండి క్యూలైన్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యాల కలగకుండా అన్ని వసతులతో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు సకాలంలో దర్శన భాగ్యం కలిగేలాగా చర్యలు చేపట్టారు

# కొండెక్కిన పశుగ్రాసం ధరలు..!

## ఆందోళనలో పాడి రైతులు

దువ్వూరు,మేజర్ న్యూస్: జిల్లాలో తగిన విధంగా వర్షాలు లేక పశుగ్రాసం కొరత తీరటం లేదు. ఇతర ప్రాంతాల రైతులు కేసీ కెనాల్, తెలుగు గంగ ప్రాజెక్టుల పరిధిలో ఉన్న ప్రాంతాలపై ఆధార పడు తున్నారు. ముఖ్యంగా దువ్వూరు మండలం లోని వివిధ గ్రామాల్లో పండించే పంటలపై ఆశిస్తున్నారు. రబీ కింద సాగు చేసిన పంటలు ప్రస్తుతం చేతికొస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. వీటిలో వరి వేరుశనగ, కొర్ర పంటల నుంచే వచ్చే పశు గ్రాసం అత్యధికంగా వస్తోందని రైతులు వివరిస్తు న్నారు. వేసవి కాలంలో పశుగ్రాసం ధరలకు రెక్కలొస్తున్నాయి. వరి గడ్డి నేలటూరు, యర్రబల్లె, మదిరేపల్లె, బలక్కీవారిపల్లె, అన్నపూశాస్త్రపల్లె, తదితర గ్రామాల్లోని రైతులు పండించారు. అలాగే వేరుశనగ కట్టే గుడిపాడు, సంజీవరెడ్డిపల్లె, చిన్నసింగనపల్లె,




పెద్దసింగనపల్లె, చల్లబసాయపల్లె, గొల్లపల్లె, రామాపురం, మీర్జాఖాన్‌పల్లె, దువ్వూరు, మదిరేపల్లె, నీలాపురం, మూడిండ్లపల్లె, గ్రామాల్లో దొరుకుతుంది. కొర్ర గడ్డికూడా పల్లెల్లో పండించారు. దువ్వూరు మండలం నుంచి ఇతర ప్రాంతాలకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కడప, బద్వేలు తదితర ప్రాంతాలకు పశుగ్రాసం కొనుగోలు చేసి ట్రాక్టర్లతో తీసుకెళ్తున్నారు.ఒక ట్రాకర్ వరి గడ్డి 15వేలు అవుతుంది అని కొనుగోలు దారులు పేర్కొంటున్నారు. వేరుశనగ కట్టే ఒక ట్రాకర్ 16వేల నుంచి 20వేల వరుకు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. వేరుశెనగ కట్టే గొర్రెలు, మేకలకు, గేదలకు పశు గ్రాసంగా ఉపయోగపడుతుందని గొర్రెల కాపరులు తెలుపుతున్నారు, ఏది ఏమైనా రబీలో సాగు చేసిన పంటలకు లభించే పశు గ్రాసం, విపరీతంగా కొనుగోలు చేస్తుండగా పండించిన రైతులు సంతోషంగా ఉన్నారు. అయినా పశుగ్రాసానికి డిమాండ్ అధికంగా ఉందని రైతులు పేర్కొంటున్నారు.

# టెర్రరిస్టులో టెర్రర్ పుట్టిస్తున్న భారత్



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ టెర్రరిస్ట్ స్థావరాలపై భారత్ ఆర్మీ మెరుపు దాడి విజయవంతం హర్షనీయం – పెద్ది సుధాకర్, భూమిరెడ్డి వెంకటేష్ పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ యుద్ధం ప్రారంభించింది. 'ఆపరేషన్ సింధూర్' పేరిట ఉగ్ర స్థావరాలపై దాడులు చేస్తున్నట్లు భారత రక్షణ శాఖ ప్రకటించింది. పాకిస్థాన్తో పాటు 9 ప్లేస్లను గుర్తించి అటాక్ చేస్తున్నట్లు పేర్కొంది. అటు లోని కోట్లి, ముజఫరాబాద్, బహవల్పూర్లో భారత ఆర్మీ దాడులు చేసిందని పాకిస్థాన్ ఆర్మీ ధ్రువీకరించింది. ఇందుకు బద్వేల్ పట్టణంలో పలువురు ఆనందిస్తూ నాలుగు రోడ్ల కూడలి లో భారీగా బాణాసంచ కాల్చి భారత్ మాతాకీ జై, భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏపీయూజేడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, బ్రహ్మదేవుని యర్రం రెడ్డి, ఈగ సుబ్బారెడ్డి, వెంకటయ్య, పబ్బతి చంద్రశేఖర్,రవిశంకర్,అశోక్,శేఖర్ రెడ్డి, నరసింహ యాదవ్, ఆవుల కృష్ణ కిషోర్, వెంకటయ్య, శివ ప్రసాద్, చంద్ర, నరసింహారెడ్డి, శేఖర్,వి, వి, రమణ, సంజీవరెడ్డి, పూనీ పర్తి అనిల్ కుమార్ రాజు, సుబ్బరాయుడు యాదవ్, ఆడిటర్ వెంకటేష్, శివ సాయి ఈవెంట్ సాయి, నరసింహ, సంద్ర శ్రీను యాదవ్, నిమ్మకాయల శివారెడ్డి,సునీల్ కుమార్, తో పాటు పలువురు పాల్గొని బాణాసంచా కాలిసి నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి భారత్ మాతాకీ జై అంటూ ఇండియన్ ఫ్లాగ్ తో నినాదాలు చేశారు

# ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై రెడ్యం హర్షం



ఖాజీపేట మేజర్ న్యూస్ ఆపరేషన్ సింధూర విజయ వంతం అవడంతో మండల కేంద్రమైన ఖాజీపేట లోని దుంపలగట్టు గ్రామంలో వైయస్సార్సీపి నేత రెడ్యం.వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున వైయస్సార్సీపి శ్రేణులకు మిఠాయిలు పంచిపెట్టి జాతీయ జెండాల చేతబట్టి ఇండియా ఆర్మీ జిందాబాద్ ఇండియా ఆర్మీకి సెల్యూట్ ఉగ్రవాదులను తరిమికొడదాం భారతదేశమంతా కేంద్ర ప్రభుత్వం వెంట నడుద్దాం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు జమ్ము–కాశ్మీర్ టూరిజాన్నీ దెబ్బ తీసేందుకు, భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గంలో ఉగ్రవాదం కిరాతక మైందని.. దీనిని అంతమొందించేందుకు ఏర్పాటుచేసిన ఆపరేషన్ సింధూర పేరుతో ఇండియా ఆర్మీ పాక్ ఆర్మీని.., పౌరులను టార్గెట్ చేయకుండా బుధవారం తెల్లవారుజామున 25 నిమిషాలు వ్యవధిలో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం ఉగ్రవాదుల అంతం చేసిన మన సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నామని వైఎస్ ఆర్సిపి నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజి జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బా౼ ఒడ్డి సగర్వంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ. భారతదేశంలోని పౌరులపై దాడి చేసి పాకిస్థాన్లో దాక్కుంటే సరిపోతుంది అనే ఉగ్రవాదులకు ఎక్కడున్నా వదలం అనే సంకేతం భారత్ ఆర్మీ చూపించిందని వారికి మా సెల్యూట్ అంటూ రెడ్య%శీ% అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే చర్యలకు ఇండియా అంతా ఒక్కటై మద్దతు తెలుపుదాం అంటూ వచ్చిన వారితో రెడ్యం ప్రతిజ్ఞ చేయించారు., ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు, వాడ వాడల ఇండియా ఆర్మీకి మద్దతు తెలపాలని వారందరూ ఒకటై నినదించారు

# మండల ప్రభుత్వ పాఠశాల టాపర్‌ను అభినందించిన విద్యాశాఖ అధికారులు



వేంపల్లె, మేజర్ న్యూస్: టాప్ 'టెన్' విద్యారత్నాలలో ఐదవ స్థానం సంపా దించి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ష%శీ%షుద్దిన్ చేతులు మీదుగా ప్రశంసలు పొందినటు వేంపల్లి మండలం రామిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన రుద్ర. గంగా జస్వంత్ రెడ్డి పదవ తరగతిలో 592 మార్కులతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో టాపర్ గా నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నందుకు మండల విద్యాశాఖ అధికారులు టి. బేబీ, ఎం.ఈ.ఓ.– 1 స్టాలిన్ ఐజాక్, ఎంఈఓ –2. అభినందించడం జరిగినది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ తో మెలగాలన్న, పెద్దల పట్ల వినయ విధేయతలు చూపాలన్నా ముందుగా తల్లిదం డ్రుల పాత్ర ఉపాధ్యాయుల పాత్ర ఉంటుం దని ఈరోజు ఈ అబ్బాయి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్‌గా నిలవడంలో హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు నాగాంజ నేయులు, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల పాత్ర ఉంటుందని వారందరికీ కృతజ్ఞతలు తెలుపు తూ అభినందనలు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో ఇలాగే మంచి మార్కులతో పాఠశాలకు మరియు మండలానికి మంచి పేరు తేవాలని అభినందించడం జరిగింది.

# వైభవంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి జయంతి ఉత్సవాలు

దువ్వూరు, మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య కుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి జయంతి ఘనం గా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులోని అమ్మవారి శాలలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలను నిర్వహించేట్లు ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహామూర్తి శర్మ తెలిపారు. తెల్లవారు జామున నుండి అమ్మవారికి విశేష అభిషే కాలు, హెరామాలను నిర్వహించారు.



సాయంత్రం ఆర్యవైశ్య మహిళల ఆలయంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భం గా అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. లింగం పట్టాభి రామ య్య, లింగం రామభూపాల్, లింగం రామ స్వామి వారి ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహిం చారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య అధ్యక్షులు అరవేటి సుబ్బారావు, వాసవి క్లబ్, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



యర్రగుంట్ల మేజర్ న్యూస్

బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యర్రగుంట్ల వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఉదయం 8 గంటల నుండి అమ్మవారి కి పంచామృతం అభిషేకము, కుంకుమార్చన, అమ్మవారి బోనాల కొలువులను, మంత్రం విశ్వాభిషేకం జరుగునని ఆర్యవైశ్య సంఘం నిర్వహించారు. భక్తులందరూ హాజరై పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ సంస్థలలో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ఆంధ్రప్రదేశ్ సీఎస్ విజయనంద్‌ను కలిసిన సిపిఐ రాష్ట్ర నాయకులు

ఎర్రగుంట్ల రూరర్ మేజర్ న్యూస్: విద్యుత్ సంస్థ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర సిపిఐ నాయకులు కలిసి వినతిపత్రం అందించారని ఆర్టిపిపి ఏఐటీయూసీ నాయకుడు ఉన్న శివయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆధ్వర్యంలో విజయవాడ అమరావతిలో ఉన్న సిఎస్ విజయానంద్ ను కలిసి విద్యుత్ సంస్థల్లో కార్మికులు ఉద్యోగులు ఎదు ర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. సిఎస్ గారు స్పందిస్తూ త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వ డం జరిగింది. కార్యక్రమంలోఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాల కాశి సిపిఐ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# తడి, పొడి చెత్తను వేరుగా హరిత రాయబారులకు ఇవ్వాలి

## డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు







చెన్నూరు మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ వారి గృహల్లో తడి పొడి చెత్తను వేరు వేరుగా చేసి హరిత రాయబారులకు ఇవ్వాలని డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు అన్నారు.గ్రామ పంచాయతీ పరిశీలనలో భాగంగా మండలంలోని బలసింగనపల్లి గ్రామంలో సేకరిస్తున్న తడి పొడి చెత్త సేకరణను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడి ఎక్కడ గ్రామ పంచాయతీలో చెత్త బయట వేయకూడదని ప్రభుత్వం ఇచ్చిన చెత్త బుట్టలో తడి పొడి చెత్తను వేరుగా చేసి ఇవ్వాలని అవగాహన కల్పించారు.అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మీ సీడింగ్ పైన పంచాయతీ కార్యదర్శికి త్వరగా వర్మీ దిగుబడి రావాలని సూచించారు.అంతేకాకుండా గ్రామ పంచాయతీలో పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టిలో రోజు నీరు నింపుతున్నారా లేదా అని పరిశీలించడం జరిగింది. సచివాలయంకు వెళ్లి స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో ఆధార్ నెంబర్ అప్డేషన్ ఎలా జరిగిందని పరిశీలించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై స్పందించిన మిద్దె మురళి



తొండూరు మేజర్ న్యూస్ స్థానిక తొండూరు మండలం మదూరు గ్రామం తన స్వగృహము నందున మిద్దె మురళి మాట్లాడుతూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్నాను. పహల్గామ్ లో సామాన్య ప్రజల పైన ఉగ్రవాదులు చేసిన దాడికి. పుల్వామా దాడికి ప్రతి కార్య చర్యగా పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాల పైన భారత సైన్యం చేసిన దాడిని అభినందిస్తున్నాను. ఇలాంటి సమయంలో పార్టీలకు అతీతంగా మన ఐక్యతను చాటాల్సిన అవసరం ఉంది భారత సైన్యానికి మనమంతా అండగా నిలబడాలి అని అన్నారు

# ఆర్టీపీపీ కొత్త సీఈగా వాసుదేవరావు నియామకం

ఎర్రగుంట్ల రూరర్ మేజర్ న్యూస్: డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నూతన చీఫ్ ఇంజనీర్‌గా వాసుదేవరావు నియామకం అయ్యారు. ఈ మేరకు ఏపీ జెన్కో యాజమాన్యం సాధారణ బదిలీలో భాగంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ప్రస్తుతం పని చేస్తున్న ఆర్టీపిపి చీఫ్ ఇంజనీర్ గౌరీపతిని ఏపీ జెన్కో విద్యుత్ సౌదుకు బదిలీ చేశారు. లోయర్ సీలేర్ హైడేల్ పవర్ స్టేషన్ సీఈగా పనిచేస్తున్న వాసుదేవరావును ఆర్టీపీసీగా బదిలీ చేశారు .

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక మెయిన్ బజార్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు.ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో వాసవి మాత కు ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చారణతో పంచామృతాభిషేకం, కుంకుమార్చన, నైవేద్యం, మంత్ర పుష్పం, మహా మంగళహారతి,తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. మూలవిరాట్ అమ్మవారికి తామర గింజలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లక్షకుంకు



మార్చన, లలితా సహస్రనామ స్తోత్తరాలు, వాసవి నామ అష్టోత్తర నామవలి పటించారు.

మహిళలు అమ్మవారిని పల్లకిపై కూర్చబెట్టి ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం వాసవి మాతకు సహస్ర దీపాలంకరణ, ఊంజల సేవ పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శాశ్వత ఉభయదారులచే పూజా కార్యాక్రమాలు, అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె మండల తహశీల్దార్ హరినాథ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య యువ జన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు,ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో ప్రజలకు అందని ఆధార్ సేవలు

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లి పట్టణంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆధార్ సేవలు అందడం లేదని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లి లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి అని, అధికారుల నిర్లక్ష్యం కారణం గా కొంతకాలం నుండి ఆధార్ సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఆధార్‌లో మార్పులు, చేర్పుల కొరకు పులివెందుల, కడప ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. గతంలో రెండు ఆధార్ సెంటర్లు ఉండేవని తెలిపారు. ఒక సచివాలయంలో కెమెరాలు పనిచేయడం లేదు మరమ్మత్తులకు పంపామని అధికారులు చెబుతున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లతో సమానమని చెబుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు అని చెప్తా ఉన్నా అధికారులు మాత్రం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఆధార్‌లో అన్ని వివరాలు సక్రమంగా ఉంటేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఆరు నెలల క్రితం ఎంపీడీవోకి వినతిపత్రం ఇస్తే మూడు వారాల పాటు ఆధార్ సేవలు కల్పించి తర్వాత ఇంతవరకు ఏ సచివాల యంలో ఆధార్ సేవలు అందుబాటులో లేవని చెప్పారు. కావున అధికారులు కల్పించుకొని ప్రజలు తమ ఆధార్ కార్డులను సవరించు కునే విధంగా నేటి నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తుంటే వేంపల్లె లో ఆధార్ సేవలు అందడం లేదని అన్నారు.కావున అధికారులు స్పందించి ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని తెలిపారు.

# ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి డాక్టరేట్

## లోడ్ బాలెన్సింగ్ ఇన్ కుడ్ కంప్యూటింగ్ పైన పరిశోధన



వేంపల్లె, మేజర్ న్యూస్: ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కేతినేని వినోద్ కుమార్ కీ గౌరవ డాక్టరేట్ లభించింది. చెన్నైలోని వెల్స్ యూనివర్సిటీలోని సి ఎస్ ఈ డిపార్ట్మెంట్ కు చెందిన ప్రొఫెసర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో లోడ్ బాలెన్సింగ్ ఇన్ కుడ్ కంప్యూటింగ్ పైన ఆయన పరిశోధన చేశారు. దీంతో చెన్నైలోని వెల్స్ యూనివర్సిటీ ఈనెల 5న పిహెచ్ డి పట్టా పొందారు. ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవి కుమార్, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

# ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడం హర్షనీయం



వేంపల్లె, మేజర్ న్యూస్: పహాల్గాం ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం నిర్వహించిన సిందూర్ ఆపరేషన్ ద్వారా పాకిస్తాన్లో తలదాచుకుంటున్న స్థావరాలను ధ్వంసం చేయడం హర్షనీయమని వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు మునీర్ భాష అన్నారు. బుధవారం ఆయన వేంపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ద్వారా దాదాపు 90 మంది ఉగ్రవాదులను హతమార్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ పౌరులకు నష్టం కలగకుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాలనే లక్ష్యం గా చేసుకొని దాడి చేయడంలో భారత దేశ ఆర్మీ ఎంతో నైపుణ్యత ప్రదర్శిం చిందని చెప్పారు. భారత్ దేశం అనవసరంగా ఏ దేశంపై కూడా దాడి చేయదని ఒకవేళ ఎవరైనా భారతదేశంపై దాడికి ప్రయత్నం చేస్తే తగిన గుణపాఠం చెబుతుందని తెలిపారు. రాబోయే భారత తరాలకు ఆదర్శప్రాయంగా భారతదేశం నిలుస్తోందని అన్నారు. భారత త్రివిధ దళాలలో కుల,మత వివక్ష లేకుండా కేవలం భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాటం చేయడం గర్వకారణం అన్నారు. ప్రతి భారత పౌరుడు భారతమాతకు జై అని చెప్పే సందర్భం వచ్చిందని తెలిపారు.

# బ్రౌన్ గ్రంథాలయాన్ని సందర్శించిన రిటైర్డ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ




పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్..రిటైర్డ్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ డాక్టర్ ఎస్.చెల్లప్ప ఐ.ఎ.ఎస్. బుధవారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. పరిశోధన కేంద్రంలోని తాళపత్ర గ్రంథాలను, తామ్ర పత్రాన్ని, చేతితో తయారు చేసిన కాగితాలను, బ్రౌన్ రచనలను, మెకంజీ కైఫియత్తులను చూసి డాక్టర్ ఎస్.చెల్లప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో సి.పి.బ్రౌన్ గ్రంథాలయాన్ని సందర్శించానన్నారు. అప్పటి కన్నా ఇప్పుడు చాలా అభివృద్ధి చెందిందన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి పాటపడుతున్న విశ్వవిద్యాలయ అధికారులను, సిబ్బందిని అభినందించారు. తమిళనాడులో తెలుగువారి అమూల్య సాహిత్య, చారిత్రక సంపద ఉందని, దానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించమని కోరుతూ 2012లో తాను భారత ప్రభుత్వానికి,, మరియు తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాశానన్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ గట్టి ప్రయత్నం చేసి ఆ అమూల్య సాహిత్య, చారిత్రక సంపదను తెప్పించినట్లైతే తెలుగు పరిశోధకులకు అది చాలా ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్. వెంకటరమణ, రిటైర్డ్ తహసీల్దార్లు సఫ్దర్ హుస్సేన్, బాలనాయుడు, గ్రంథాలయ సిబ్బంది బి.హరికృష్ణ, పి.అరుణ కుమారి పాల్గొన్నారు.

# ఎస్ .డబ్ల్యూ. పి.సి షెడ్డును అధికారులు పరిశీలన




పెండ్లిమర్రి , మేజర్ న్యూస్ మండలంలోని పెండ్లి మర్రి పంచాయితీలో పంచాయితీ డివిజనల్ అధికారి విజయ భాస్కర్, రిసోర్స్ పర్సన్ రాఘవ పర్యటించి గ్రామం లోని ఎస్ .డబ్ల్యూ. పి.సి షెడ్డును పరిశీలించారు.... ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి వాటిని వేరు చేసి., వర్మీ తయారవుతున్న తొట్లల్లో వేయించారు.. అలాగే వానపాములను పరిశీలించారు. గ్రామంలోని తడి పొడి చెత్తను ప్రతిరోజు తప్ప కుండా హరిత రాయ బారుల చే ప్రతి ఇంటి నుండి తెచ్చుకోవాలని,, ప్రభుత్వం వారు ఐ.వి.ఆర్ఎస్. ద్వారా గ్రామంలో కొంతమందికి ఫోన్ చేసి తెలియ పరుస్తు న్నారు. కార్యక్రమంలో పంచాయితీ అధికారి లక్ష్మీపతి,, హరిత రాయబారులు పాల్గొన్నారు

# ఆటోను ఢీకొన్న టిప్పర్ ... నలుగురికి తీవ్ర గాయాలు

## వివాహమునకు సంబంధించి కాయగూరలు కొనడానికి వెళ్తుండగా ఘటన

ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని వేంపల్లి రోడ్డులో జువారి సిమెంట్ ఫ్యాక్టరీ క్రాస్ రోడ్డు ఆటోను టిప్పర్ ఢికున్న బుధవారం తెల్లవారుజామున చోటు చేసు కుంది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలైనవి సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. వారు తెలిపిన వివరాల మేరకు వీరపు నాయునిపల్లె మండలం కీర్తి పల్లె గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పెండ్లికి కాయగూరలు కొనడానికి ఆటోలో ప్రొద్దుటూరుకి బయలుదేరారు. వారు ఎర్రగుంట్ల మండల సమీపంలోని జువారి సిమెంట్ ఫ్యాక్టరీ వద్దకు రాగానే క్రాస్ రోడ్డు వద్ద టిప్పర్ వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న వెంకటరామిరెడ్డి, అంకిరెడ్డి అనే ఇద్దరు వ్యక్తులతో పాటు మరో ఇద్దరికి గాయాలైనవి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు అక్కడ చికిత్స పొందు





తున్నారు. ఈ సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్రగుంట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది

## ఆప్కాస్ స్టేట్ బోర్డు మాజీ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ అన్ని దానాలలో కన్నా అన్నదానం చాలా గొప్పది అని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. బ్రహ్మంగారిమఠం బలిజ కాపు తెలగ అన్నదాన సత్రం లో ఆప్కాస్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పోరుమామిళ్ల బలిజ సంఘం వారు అన్నదానం చేయు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం ఆరాధన ఉత్సవాలలో అన్నదానం చేయడం మంచి కార్యక్రమం అన్నారు. 1982లో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తండ్రి డాక్టర్ ప్రసాద్ అన్నదాన సత్రం ఏర్పాట్లలో ఆయన ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలు మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి శ్రీరాములు, ఉపాధ్యక్షుడు ధర్మిశెట్టి అశోక్, జి టి ఓబులేసు, కే వెంకట రమణయ్య, కొప్పుకొండ వెంకటరామయ్య, కార్యదర్శి బొల్లు



రామమోహన్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని ఘనంగా సన్మానించారు.

# ఆర్య వైశ్యులందరికి అమ్మవారి జయంతి శుభాకాంక్షలు

## ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య

బద్వేల్ టౌన్ మెజర్ న్యూస్ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ఆర్య వైశ్యులం దరికి శుభాకాంక్షలు. శ్రీ పార్వతీ దేవి అవతారంగా భావించే శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు మనందరికి పరమ పూజ్యురాలు. పరమ శివుడికే జీవితాన్ని అంకితం చేసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఆనాటి దుష్టపాలకుడి దుర్నీతికి ఆత్మత్యాగం చేసిన పవిత్రురాలు. అలాంటి ఆ అమ్మవారి జయం తి మనకు ఎంతో పవిత్రమైనది. అమ్మవారి సేవలో తరిస్తున్న భక్తులందరికి మరొక్కమారు నా శుభాకాం క్షలు తెలియ చేస్తున్నాను.



# లక్ష్మమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు డు దుగ్గయ్య తల్లి లక్ష్మమ్మ మంగళవారం రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణిం చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి వారి నివాసానికి వెళ్లి లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం దుర్గయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు



రాజశేఖర్, టేకూరుపేట సర్పంచ్ రమణారెడ్డి, రవిచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్య క్షులు సాయి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్డీవోను కలిసిన హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులి వెందుల ఇంచార్జ్ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న చిన్నయ్య పులివెందుల ఆర్డీఓగా బుధవారం పూర్తి బాధ్యతలు చేపట్టడంతో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వలి, తెలుగుదేశం నాయకుడు గంగాధర్ రెడ్డి ఆయన కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దుష్యాల్వాతో, పూలమాలతో సత్కరించి అభినం దనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతుల సమస్యలు, ప్రజల సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కరించ జేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అల్లూరి స్ఫూర్తితో కడప ఉక్కును సాధిద్దాం : డివైఎఫ్ఐ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడ లాడించిన మన్యం వీరుడు యువతకు స్ఫూర్తి ప్రదాత అల్లూరి సీతారామరాజు అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు. బుధవారం నాడు జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహా వీరుడు అల్లూరి అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా కడప ఉక్కు కోసం పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వాలు అటు కేంద్రంగా నీటి రాష్ట్రంగానే కడప ఉక్కు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతాలలో కరువుతో అల్లాడుతున్న ప్రాంతాలలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చాలా అవసరమన్నారు. చట్టబద్ధంగా విభజన హామీలలో రాసుకున్న గాని కడప ఉక్కు పట్ల పాలకులు దోబూచులాట ఆడుతున్నారన్నారు. ఒక పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మంది ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే వలసల నివారణ,నిరుద్యో యువతకు ఉపాధి లభిస్తాయన్నారు. రాబోవు రోజులలో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో కడప ఉక్కున సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణా రెడ్డి, అరుణ్, యాసిన్ పాల్గొన్నారు.

# వై కోడూరు గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని వై కోడూరు గ్రామంలో జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రామచంద్రారెడ్డి తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పరామర్శించారు. అనంతరం గ్రామంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో ఆయన కలిసి పోయి గ్రామ సమస్యల పైన చర్చించారు .అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలకు అందుబాటు నుండి వారి సమస్యలను పరిష్కరింప చేస్తామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి భరోసిచ్చారు.

# ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు

## నాలుగు నెలలుగా మంచి నీరు రాలేదన్న మహిళలు



వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ప్రజలకు త్రాగునీరు సరఫరా కాక పోవడంతో అ కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శి బయటికి రావాలంటూ రాజీవ్ నగర్ మహిళలు నినాదాలు చేశారు. గత 4 నెలలుగా రాజీవ్ నగర్ కాలనీలో ప్రజలకు తాగునీరు సరఫరా కావడం లేదని మహిళలు వాపోయారు. కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలందరూ కూలీ నాలి చేసుకొని జీవనం సాగిస్తున్నామని అలాంటి ప్రజలకు నీటీ సరఫరాలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడం జరగడంతో నీటి కోసం డబ్బులు ఖర్చు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకొంటామని ఉత్తిత్తి ప్రకటనలు చేస్తున్నారని మహిళాలు అధికారులపై మండిపడ్డారు. తాగునీరు సరఫరా కాక పోవడంతో ఎన్నోసార్లు సిబ్బందికి మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని మహిళలు చెప్పారు. తాగునీరు కోసం పనులు కూడ విడిచి పెట్టి ఇంటి వద్దే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. మంచి నీటి కుళాయిలకు తాగునీరు రాకపోవడంతో చిన్న పిల్లలు ఉన్న కుటుంబాలు చాలా అవస్థలు పడుతున్నారని చెప్పారు. రాజీవ్ నగర్ కాలనీలో చేతి బోర్లు కూడ లేవని దీంతో కుళాయిలకు వచ్చే నీటి కోసమే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. రాజీవ్ నగర్ లో కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీరు సరఫరా అవుతున్నదని కొన్ని ప్రాంతాలకు నీరు రావడం లేదని తెలిపారు. తాగునీరు సరఫరా చేసేంత వరకు ఇక్కడి నుండి కదలమని మహిళా మొండికి జరిగింది. అలాగే నీటి సరఫరా చేసే సిబ్బందిని కూడ మహిళాలు నీలదీశారు. దీంతో పంచాయతీ కార్యాలయంలో ఉన్న పులివెందుల డిఎల్ పిఓ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డిలు బయటికి వచ్చి తాగునీటి సమస్యను తొందరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఖాళీ బిందెలతో వచ్చిన మహిళలు వెనుదిరిగారు. ఉన్న వనరుల మేరకు తాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు బోర్లను మరమ్మతులు చేస్తామని ఇఓ చెప్పారు. ఇఓగా బాధ్యతలు చేపట్టి కొద్ది రోజులు మాత్రమే అయ్యిందని ఆయా ప్రాంతాలను పరిశీలించి తాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ ఖాజనలో డబ్బులు లేవని ఆర్ డబ్యుఎస్ అధికారులతో చర్చించి నీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఇఓ చెప్పారు. నీటి సరఫరా చేసే సిబ్బంది కూడ నీటి సమస్యపై ప్రజలను అడిగి అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# మెరుగైన ఫలితాలు సాధించడం హర్షనీయం

## సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనీయ స్వామి



పులివెందుల మేజర్ న్యూస్ పదోతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పులివెందులకు చెందిన ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మ కృషి అభినందనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి, కమీషనర్ లావణ్య పేర్కొన్నారు. బుధ వారం అమరావతి లోని తుమ్మలపల్లె కళా క్షేత్రంలో పదోతరగతిలో జిల్లాలోనే మంచి మార్కులు సాధించిన ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం విద్యార్థినైనా ఎ. శ్రీబిందు లతను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామి, కమీషనర్ లావణ్య సత్కరించి ప్రశంస పత్రాన్ని, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యాభ్యాస్యం చేస్తున్న విద్యార్థులకు అనేక సదు పాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతిలో అందరూ గర్వించ దగ్గటట్లు ఫలితాలు పులివెందుల ఎస్సీ హాస్టల్ విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉంద న్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వ తమ్మ, ఎఎస్‌డబ్యూ రామాంజనేయులు, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరమ్మను మంత్రి, కమీషనర్ అభినందించారు.

# బుగ్గ వంక పనులను ఎమ్మెల్యే పరిశీలన

కడప రూరల్ మేజర్ న్యూస్: బుగ్గ వంక పరిసరాల్లో పరిశుభ్రత పనులను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి లు బుధవారం పర్యవేక్షించారు. అల్మాస్ పేట, రామకృష్ణ బ్రిడ్జి, రవీంద్ర నగర్ బ్రిడ్జి, ఎస్ వి సి కె కాలేజ్ బ్రిడ్జి ప్రాంతాలలో బుగ్గ వంకలు కొనసాగుతున్న క్లీనింగ్ పనులను పరిశీలించి, ప్రజలకు ఆరోగ్యకరమైన పర్యావరణం అందించడమే లక్ష్యంగా, నీటి ప్రవాహం, చెత్త నిర్మూలన, పారిశుధ్య నిర్వహణపై కార్మికులకు సూచనలు అందించి, మెరుగైన పనితీరు కోసం మార్గ నిర్దేశం చేశారు.



# తహశీల్దార్ కార్యాలయానికి ఫ్రిడ్జ్ వితరణ



ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు మండల ప్రముఖ నాయకులు డాక్టర్ కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డి ముద్ద నూరు తాసిల్దార్ కార్యాలయానికి రిఫ్రిడ్జ్ రేటర్‌ను వితరణ చేయడం జరిగింది. తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో చలి వేంద్రాన్ని కూడా ఏర్పాటు, చేయడం జరి గింది. ప్రస్తుత వేసవిలో అటు అధికారులకు ఇటు రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు దాహాన్ని తీర్చేందుకు ఇది ఎంతో ఉపయోగ పడ గలదన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కార్యక్రమంలో రెవెన్యూ అధికార సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వాసవి మాత జన్మ దినోత్సవ వేడుకలు



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి "జన్మదిన" వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్ తెలియజేశారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున 5-00 గంటలకు "నగర సంకీర్తన"జరిగింది. ఈ నగర సంకీర్తనలో ఆర్యవైశ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉదయం 10-30 గంటల నుండి గణపతి పూజ, నగరేశ్వర స్వామికి వాసవి మాతకు అభిషేకాలు, మహా మంగళ హారతి, అనంతరము తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం 6-30 లకు ఆర్యవైశ్య మహిళలచే సామూహిక లక్ష కుంకుమార్చన, పూజలు, భజనలు, రథోత్సవము, పవళింపు సేవ, తీర్థ ప్రసాద వినియోగము తదితర కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆర్యవైశ్య సంఘం వారిచే హాజరైన భక్తాదులందరికీ అల్పాహారము ఏర్పాటు చేయడం జరిగింది...

# నేటి తరానికి మార్గదర్శి బండి రామకృష్ణారెడ్డి

## ద్రవిడ విశ్వవిద్యాలయ విసి ఆచార్య ఎం. దొరస్వామి

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ జీవితంలో ఎదురైన కష్టాలను జయించి ముందుకు నడిచిన పద్మశ్రీ ఆచార్య బండి రామకృష్ణారెడ్డి నేటితరానికి గొప్ప మార్గదర్శి అని ద్రావిడ విశ్వవిద్యాలయ బాధ్య ఉప కులపతి ఎం దొరస్వామి అన్నారు. వెదురు కుప్పం మండలం మొండి వెంగనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆచార్య బండి రామ కృష్ణారెడ్డి సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన దొరస్వామి మాట్లాడుతూ ద్రావిడ విశ్వవిద్యాలయానికి వ్యవస్థాపక కుల సచివులుగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రధాన ద్రావిడ భాష లైన తెలుగు తమిళం కన్నడం మలయాళం భాషలకు సమ ప్రాధాన్యం ఇచ్చి అందుకు అనుగుణంగా శాఖలను ఏర్పాటు చేయడంలో రామ కృష్ణారెడ్డి కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఆధునిక భాషా శాస్త్రంలో ఆయన చేసిన కృషిని అంతర్జాతీయ భాషా శాస్త్రవేత్తలు గుర్తించడం పలు సందర్భాల్లో ఈయన పరిశోధనను ఉదహరించడం తెలుగుజాతికి గర్వకారణం అన్నారు. ద్రవిడియన్ లింగిస్టిక్ అసోసియేషన్ పేరుతో బండి రామకృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన పరిశోధక మండలి ద్రావిడ భాషా సంస్కృతులకు ఎనలేని సేవ చేసిందని ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ద్రావిడ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ఎం హరికృష్ణ అన్నారు. ప్రత్యేక అతిథి డాక్టర్ మురళీ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ యూరప్ దేశాలలో పరిశోధన చేసి అక్కడివారిని మెప్పించడం కష్టసాధ్యమని అలాంటిది తెలుగు సింటాక్స్ పై రామకృష్ణారెడ్డి చేసిన పరిశోధన బ్రిటిష్ వారికి కూడా నచ్చిందని అన్నారు. అధ్యక్షత వహించిన యోగివేమన విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు డా.ఎన్. ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ పేదరికం ఎన్ని రకాలుగా అడ్డగించిన శ్రమించే వారికి ఈ ప్రపంచం అనేక అవకాశాల ద్వారాలు తెరిచే ఉంచుతాయని అందుకు ఆచార్య బండి రామకృష్ణారెడ్డి జీవితమే ఉదాహరణగా అభివర్ణించారు. వైయస్సార్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయ పూర్వ కుల సజీవులు ఎన్ రాజేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనేకమంది పేద విద్యార్థులను సొంత ఖర్చులతో ఆచార్యులుగా మార్చిన మహోపాధ్యా యుడుగా రామకృష్ణారెడ్డి ఔదార్యాన్ని విశదపరిచారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పూర్వకుల సచివులు ఆచార్య ఎన్ భక్తవత్సల రెడ్డి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాచ్య పరిశోధనా సంస్థ సంచాలకులు ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ కళాశాల విశ్రాంత ఆచార్యులు సి.హెచ్. ఈశ్వర రెడ్డి, ద్రావిడ విశ్వవిద్యాలయ పూర్వ డిప్యూటీ రిజిస్ట్రారు డాక్టర్ హేమాక్షి ఆచారి ప్రస్తుత డిప్యూటీ రిజిస్ట్రారు డాక్టర్ మాధవ నాయుడు, సహాచార్యులు డాక్టర్ జ్యోతమ్మ, పెనుమూరు జూనియర్ కళాశాల తెలుగుఅధ్యాపకులు డాక్టర్ మనోహరి, ద్రావిడ విశ్వవిద్యాలయ సిబ్బంది బి సుధాకర్ రెడ్డి, రూప సుందర్ రెడ్డి, జిఎన్ఎస్ఎల్ ఇంజనీరు డాక్టర్ కృష్ణమూర్తి, యోగివేమన విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ కంకణాల గంగయ్య, డాక్టర్ పి రామచంద్రారెడ్డి, డాక్టర్ ఎం వెంకట్రాము, డాక్టర్ టి సురేష్ బాబు, సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్, స్థానిక నాయకులు పి ధనుంజయ రెడ్డి, మురళీమోహన్, హేమ సుందర్ రెడ్డి తదితరులు చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ బి. ప్రభాకర్ రెడ్డి సభా సమన్వయం చేశారు.



## జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ఐసెట్ పరీక్ష కేంద్రం వద్ద ఏబీవీపీ ధర్నా




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నేడు ప్రొద్దుటూరులోని యస్ఆర్ఐటీ ఐసెట్ పరీక్ష కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 లో తీసుకువచ్చినటువంటి జీవో.77 ప్రైవేట్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించాలవి అనుకునే పేద విద్యార్థుల పాలిట శాపం గా తయారయ్యింది ఆనాడు జీవో 77 ఆమోదం లోకి వచ్చిన రోజు నుండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏబీవీపీ ఎన్నో ఉద్యమాలను చేసి గత ప్రభుత్వ నాయకులకు నిద్ర లేకుండా చేసిందన్నారు. అది అలా ఉంచితే ఎలక్షన్ కి ముందు నేటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తాము ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే జీవో 77 రద్దు చేస్తామని తాను చేసిన యువగళం పాదయాత్రలో చాలాసార్లు ప్రస్తావించారన్నారు. కాగా వారి ప్రభుత్వం వచ్చి 327 రోజులు గడిచినా ఇంకా జీవో 77 గురించి పట్టించుకోకుండా ఐసెట్ పరీక్ష నిర్వహించడం వారికి విద్యార్థుల మీద ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. ఈ ఒక్క జీవో 77 రద్దు చేయకుండా ఐసెట్ పరీక్షలు నిర్వహిస్తే ప్రైవేట్ కళాశాలలో ఎంబిఏ, ఎంసిఏ చదవాలనుకునే పేద విద్యార్థుల అయోమాయంలో ఉన్నారని ఏబీవీపీ తెలియజేస్తుందన్నారు. ఐసెట్ ఫలితాల లోపు జీఓ 77 ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీజీ సెట్ ను నిర్వహించకుండా అడ్డుకునేందుకు ఏబీవీపీ వెనకడుగు వెయ్యదని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవో77 రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణ్ కుమార్, నగర కార్యదర్శి శివ నారాయణ, శ్రవణ్,తరుణ్, సునీల్, సుదర్శన్, వెంకటేష్, సూర్య, సోహైల్, సంతోష్, ఉమేష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి విప్లవ జ్యోతి

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** భారత స్వాతంత్ర్య సంగ్రామం లో తెలుగు ప్రజలు గర్వించ దగ్గ విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి కొనియాడారు.స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు వేంపల్లి లో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మన్యం ప్రజల విముక్తి కోసం, వారి ఆర్థిక,సాంఘిక సముద్ధరణ కోసం తన సుఖాలను త్యాగం చేసి ఆత్మ బలి దానం చేసిన అమరజీవి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

**రవీంద్రుడు విశ్వ కవీంద్రుడు. తులసి రెడ్డి**

నోబెల్ పురస్కార గ్రహీత, గీతాంజలి రచయిత,స్వర్గీయ రవీంద్ర నాథ్ ఠాగూర్ విశ్వ కవీంద్రుడు,సాహితీ సార్వ భౌముడు ,కళామ తల్లి ముద్దు బిడ్డ అని తులసి రెడ్డి శ్లాఘించారు.రవీంద్ర నాథ్ ఠాగూర్ 164 వ జయంతి నీ వేంపల్లి లో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రవీంద్రుడు వ్రాసిన జాతీయ గీతం జనగణమన జాతీయ స్ఫూర్తికి,దేశ భక్తికి ప్రతీక అన్నారు. తన సాహితీ విలువలతో భారత దేశానికి ప్రపంచం లోనే సమున్నత స్థానం కల్పించారు.ఆయన స్థాపించిన శాంతి నికేతన్ ఆదర్శ గురుకుల విద్యాలయమన్నారు.స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ శాంతి నికేతన్ విద్యార్థి అని తులసి రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, నాగ రాజు,రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అధికారులు న్యాయం చేసి ఆదుకోవాలి

### మున్సిపల్ అధికారుల మాటలు అమోఘం -ఆచరణ శూన్యం.. పొట్టి శ్రీరాములు విగ్రహం ముందు మోకాళ్లపై నిరసన.. సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మోకాళ్లపై నిలబడి కార్మికులు తమ నిరసనను తెలియజేశారుఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాములో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలో టిడిపి నాయకులు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తామని చెప్పి హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని అలాగే స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ -ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్‌గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హస్యాస్పదమని, కార్మికుల సమస్యల పట్ల అధికారుల మాటలు చూస్తే అమోఘమని ఆచరణ ఏమో శూన్యమని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు, పట్టణ నాయకులు ఎస్. రాయప్ప, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, సహాయ కార్యదర్శి బద్వేల్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, పట్టణ కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య, ఇండ్ల చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## మన్యం విప్లవ వీరుడు, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన అల్లూరి

### అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీల హక్కులకై ఉద్యమిద్దాం ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిహార్ స్కిన్ డెవలప్మెంట్ సెంటర్ లో అల్లూరి చిత్రపటాని పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఆయన అసమాన సాహసం, త్యాగం, మరియు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గిరిజనులను సమీకరించి నడిపిన అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీల హక్కులకై ఉద్యమిద్దమని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు గారి 101వ వర్ధంతి సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిహార్ స్కిన్ డెవలప్మెంట్ సెంటర్ లో ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గారు 1897 జూలై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారు. పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో పెరిగిన ఆయన, గిరిజనుల హక్కుల కోసం, 1882 మద్రాసు ఫారెస్ట్ ఆక్ట్ వల్ల వారి సంప్రదాయ వ్యవసాయం 'పోడు'పై జరిగిన ఆంక్షలను ఎదిరించి, సాయుధ పోరాటం నడిపారు. ఆయన నాయకత్వంలో మన్యం ప్రాంతంలో జరిగిన తిరుగుబాటు బ్రిటిష్ పాలనకు సింహస్వప్నంగా నిలిచింది. 1924 మే 7న బ్రిటిష్ పోలీసుల చేతిలో అమరుడైన ఆయన, తన 27 ఏళ్ల స్వల్ప జీవితంలో భారత స్వాతంత్ర్యోద్యమంలో చెరగని ముద్ర వేశారు. మైనింగ్ గ్రీన్ హంట్ రకరకాల పేర్లతో అడవి బిడ్డలను అడవల్నుంచి తరిమేస్తున్నారు. అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీల హక్కులకై ఉద్యమించడం ద్వారా బ్రిటిష్ వారి పై మన్యం తిరుగుబాటు జరిపి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యన్ని గడగడ లాడించిన అల్లూరికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివ, మైనారిటీ నాయకులు మహబూబ్ తార ఆర్ఎస్ఎఫ్ నాయకులు సాయి విద్యార్థులు పాల్గొన్నారు

## కమిషనర్‌కు సమ్మెనోటీస్ ఇచ్చిన మున్సిపల్ యూనియన్ నాయకులు



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీస్ ఇచ్చిన సిఐటియు వారి మున్సిపల్ యూనియన్ నాయకులు.అనంతరం సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్,మున్సిపల్ యూనియన్ నాయకులు. ఎస్.శేఖర్, బి. నాగన్న. మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే 4లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని మే 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అంతా పాల్గొని వారి హక్కులను సాధించుకోవాలనే పిలుపునిచ్చారు. మనదేశంలో స్వాతంత్రం రాక పూర్వమే బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న. ట్రేడ్ యూనియన్ చట్టం-1926. వర్క్ మెన్ కంపెన్ సెషన్ యాక్ట్-1923. వేతనాల చెల్లింపు చట్టం - 1935 తో సహా కనీస వేతనాల చట్టం. 1948. బోనస్,గ్రాటిటీ, పిఎఫ్,ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్ర లోని బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోర్స్ గా మార్చేసింది. ఈ లేబర్ కోర్సు తేవడంతో , కార్మికుల హక్కులను హరిస్తున్నాయని తెలిపారు. సంఘం పెట్టుకునే హక్కును సమ్మె హక్కును ఈ చట్టాలు నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు.ఉద్యోగ విధానంలో ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చేస్తాయని అన్నారు. వేతనాల కోసం కార్మికులు బేరసారాలాడే హక్కులను కోల్పోతారని తెలిపారు.ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను రద్దు చేయించే విధంగా సార్వత్రిక సమ్మె ఉంటుందని తెలిపారు.లేబర్ కోడ్స్ రద్దు తో పాటు మన రాష్ట్రంలో ఆప్కాస్ ను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు, మున్సిపల్ కార్మికుల భవిష్యత్తును అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవా లన్నారు డిమాండ్స్ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి. ప్రైవేటు రంగంలో కార్మికులకు రిజర్వేషన్లు కల్పించాలి. ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి. వయోపరిమితి 62 ఏళ్లకు పెంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాటివిటీ చెల్లించాలి.గత 17 రోజులు సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని తెలిపారు.12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మైకేల్, బాలు, పుల్లయ్య,ప్రభావతమ్మ కార్మికులు పాల్గొన్నారు.

# వై.యస్. షర్మిలారెడ్డి నాయకత్వం పై కూటమి ప్రభుత్వం గుబులు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే ఆరోపణలు ఖండించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీఖాన్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పై ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఆ ప్రభుత్వ వైఫల్యాన్ని నిలదీస్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై.యస్.షర్మిలారెడ్డి నాయకత్వం, ఆమె పనితీరును చూసి కూటమి ప్రభుత్వంలో గుబులు పుట్టుకుందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ స్పష్టం చేశారు. ఇటీవల జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ, పిసిసి అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి పై చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని తెలిపారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుటుంబానికి రాజకీయ జీవితం ప్రసాదించిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి కడప జిల్లాలో పేరుందని స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కుటుంబానికి రాజకీయ జీవితం ప్రసాదించారని గుర్తు చేశారు. అలాంటి పార్టీ తుడిచిపెట్టుకుపోవాలని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడటం ఎంత వరకు సమంజ సమని ప్రశ్నించారు. పిసిసి అధ్యక్షురాలు వై.యస్. షర్మిలా రెడ్డిని ఆరోపిస్తూ ఆమెను గాంధారిగా, ఎమ్మెల్యే మాట్లాడటం సరికాదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి చరిత్ర ఉందని వివరించారు. నిన్న మొన్న పుట్టిన పుట్టగొడుగులు లాంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీని ఏమీ చేయలేరవని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు చిన్న కులయప్ప, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కమల్ బాషా, పార్టీ నేత లు హమీద్, గౌరీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీస్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక..!

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీస్ అండ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణఆధ్వర్యంలో బుధవారం బద్వేల్ మండలంలో గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడమైనది ఆయన తెలిపారు.బద్వేల్ మండలం నూతన అధ్యక్షుడిగా రాగే గురయ్యా యాదవ్, ఉపాధ్యక్షు రాలుగా చిట్టి నాగరాణి, ప్రధాన కార్యదర్శిగా మేడేపల్లి రాజేష్ కుమార్, ట్రెజరర్‌గా మున్మనబోయిన వెంకట నారాయణ గూడూరు గుర్రప్పలను ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులుగా మద్దెల సుబ్బయ్య, బత్తిన వెంకటరమణ, తంబకూరి ప్రియాంక, జెర్రి పోతు లావణ్య, అక్కిదాసరి సంపత్ కుమార్ , గౌరవ అధ్యక్షులుగా ఆనంగి వెంకటసుబ్బయ్య యాదవ్‌లను కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడమైనది

# ఈ పాస్ మిషన్‌తోనే ఎరువులు విక్రయించాలి

### సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి సూచించారు. బుధవారం వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో కమలాపురం, ఎర్రగుంట్ల, వీరపు నాయనిపల్లె, వల్లూరు మండలాల ఎరు వుల డీలర్లకు బుధవారం ఈపాస్ మిషన్పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం నందు ఏడిఏ ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ పాస్ మిషన్‌లు గతంలో ఎల్.ఓ. వెర్షన్‌తో పనిచేస్తున్నవి ఇప్పుడు కొత్తగా ఎల్.1 వర్షన్‌తో ఈ పాస్ మిషన్లు పనిచేస్తాయన్నారు . వ్యవసాయ శాఖ మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కొత్త ఎల్. 1 వర్షన్ ఈ పాస్ మిషన్లు డీలర్లకు అందిస్తున్నామన్నారు. అలాగే ఈపాస్ మిషన్ల పని తీరు గురించి వివరించడం జరిగిందనారు. రైతులకు ఎరువుల డీలర్లు అందరూ ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మవలెనని తెలిపారు. ఎరువుల డీలర్లకు ఎరువులు స్టాక్ వచ్చిన వెంటనే ఈ పాస్ మిషన్‌లో నమోదు చేసుకొని రైతులకు ఈపాస్ మిషన్ ద్వారా అమ్మాలని తెలిపారు అలాగే ఎరువుల కొరత ఎక్కడా లేదని రాదని కూడా రైతులకు తెలిపాలని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ ఆఫీసర్ రమణారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి వారి కార్యాలయం వ్యవసాయ అధికారి గోవర్ధన్ ,మండల వ్యవసాయ అధికారి ఏం సరస్వతి,కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ శివారెడ్డి , ఎరువుల డీలర్లు పాల్గొనారు.

# దామోదరం సంజీవయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ దామోదర్ సంజీవయ్య 53వ. వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి దళిత ముఖ్య మంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి. కేంద్ర మాజీ కార్మిక, ఉపాధి శాఖ మంత్రిగా, ఏఐసిసి అధ్యక్షులుగా పదవులు అలంకరించారు. అంబేద్కర్ వారసత్వ విలువలు కలిగిన నాయకుడు స్వర్గీయ దామోదరం సంజీవయ్య అన్నారు. వితంతువులకు పెన్షన్ పథకాన్ని, అవినీతి నిరోధక శాఖ వ్యవస్థను పరిచయం చేసిన నాయకుడు అత్యంత నిజాయితీ కలిగిన వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్‌పీర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, మైనార్టీ విభాగం నగర అధ్యక్షులు ముబారక్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నీలం, శీలం గంగయ్య పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తి తో కడప ఉక్కు ను సాధిద్దాం - డివైఎఫ్ఐ




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమర యోధుడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు యువతకు స్ఫూర్తి ప్రధాత అల్లూరి సీతారామరాజు అని ప్రొద్దుటూరు డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు, కార్యదర్శి మేరీ కుమార్, విశ్వనాథ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహా వీరుడు అల్లూరి అన్నారు. అయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా కడప ఉక్కు కోసం పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వాలు అటు కేంద్రంగా నీటి రాష్ట్రంగానే కడప ఉక్కు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతాలలో కరువుతో అల్లాడుతున్న ప్రాంతాలలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చాలా అవసరమన్నారు. చట్టబద్ధంగా విభజన హామీలలో రాసుకున్న గాని కడప ఉక్కు పట్ల పాలపకులు దోబూచులాట ఆడుతున్నార న్నారు. ఒక పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మంది ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే వలసల నివారణ,నిరుద్యో యువతకు ఉపాధి లభిస్తాయన్నారు. రాబోవు రోజులలో స్వాతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో కడప ఉక్కున సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రమేష్ రవితేజ పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాల రికార్డులను బాలికల పాఠశాల హెచ్‌ఎంకు అందజేయాలి

### మండల ఎంఈఓ, సుభాషిని

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 1 నుంచి 10 తరగుతల రికార్డులన్నింటిని స్థానిక బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతికి అందజేయాలని జిల్లా విద్యాశాఖాధికారుల నుంచి ఆదేశాలు అందాయని ఎంఈవో సుభాషిణి పేర్కొన్నారు. బుధవారం ఆమె స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ. ఇటీవల జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల లీక్ వ్యవహారంతో ఆ పాఠశాల గుర్తింపును జిల్లా విద్యాశాఖాధికారులు రద్దు చేయడం జరిగిందన్నారు. కావున తల్లిదండ్రులు గమనించి మీ పిల్లలను స్వామి వివేకానంద పాఠశాల నుంచి టీసీలు తీసుకొని మీ పరిసర ప్రాంతంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో అడ్మిషన్లు చేసుకోవాలని కొరారు. అడ్మిషన్ల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్ రెడ్డి 9440702470 లేదా మండల ఎంఈవో 1 బేబి 9949151551, బాలికల పాఠశాల హెచ్ఎం సరస్వతి 7989112846 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు. బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సరస్వతి పాల్గొన్నారు.

# నజీరుల్లా షా ఆదేశానుసారమే కమిటీ సేవలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నజీరుల్లా షా ఆదేశానుసారమే తమ కమిటీ సేవలు కొనసాగుతున్నాయని నజీరుల్లా షా దర్గా కమిటీ సెక్రటరీ దాదాపీర్ తెలిపారు. బుధవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని నజీరుల్లా షా షాదీఖానా లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1944లో సాహెబ్ వీలునామా రాశారన్నారు. స్వతహాగా కమిటీ ఏర్పాటు చేసి కుమారులను శిష్యులను కమిటీలో చేర్చి ఆస్తి విక్రయం చేయ కూడదని తెలిపారన్నారు. కూతురులకు ఆస్తితో ఎటువంటి సంబంధం లేదని 1976లో రిజిస్టర్ చేశారన్నారు. ఆయన కోరిక మేరకు ఇక్కడ మస్జిద్ ఏర్పాటు చేశామని, షాదిఖానా నిర్మించామని వివరించారు. షాదిఖానా నిర్మాణానికి ముక్తియార్ దాదాపు 30 లక్షల విరాళం ఇచ్చారన్నారు. 1945 లో దొంగ డాక్యుమెంట్లు తయారు చేసి కొంతమంది క్లెయిమ్ చేశారన్నారు. హైకోర్టు కూడా ఫోర్జరీ డాక్యుమెంట్ అని తేల్చారన్నారు. ఇప్పటికీ పిటిషన్ లు వేసి దొంగ డాక్యుమెంట్లను ఒరిజినల్ డాక్యుమెంట్ గా రుజువు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు 24876 ఆఫ్ 2023 రిట్ పిటిషన్ లో బిడ్డలుగా తమకు హక్కు ఉంది, ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయకూడదు అని 87 ఆఫ్ 2000 సూట్ ఫైల్ చేశారని, అప్పీల్ చేసినా కోర్టు డిస్మిస్ చేసిందన్నారు. వీరి ఉద్దేశ్యం కోట్ల రూపాయల ఆస్తులు కొట్టేయాలనే దురాలోచనే అని స్పష్టం చేశారు. ఇందులో ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదన్నారు. తప్పుడు సమాచారాన్ని ప్రజలలోకి చేరవేస్తున్నార న్నారు. సమాజ హితం కోసమే తమ కమిటీ పని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు న్యాయవాదులు జిలాని నూరుల్లా షామీర్ ఇక్బాల్ మహమ్మద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కొమ్మర్ల గ్రామం నుండి శ్రీగోవిందమాంబకు పసుపు కుంకుమ సమర్పణ



**బ్రహ్మంగారి మఠం. మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు సందర్భంగా స్వామివారు సజీవ సమాధినిష్ట వహించిన పవిత్ర సుధీరమైన వైశాఖ శుద్ధ దశమి నాడు శ్రీ గోవిందమాంబ స్వగ్రామమైన కడప జిల్లా పెద్ద కొమ్మెర్ల గ్రామం నుండి గ్రామస్తుల సమూహము మొత్తం కలిసి శ్రీ గోవిందమాంబకు పసుపు కుంకుమ సమర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు ఇందులో భాగంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి వంశస్థులు ఎనిమిదో తరం ముని మనవళ్లు పూర్వపు మఠాధిపతుల కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి వారి దంపతులకు శ్రీ వీరభద్ర స్వామి దంపతులకు శ్రీ వీరంభట్లయ్య స్వామివారి దంపతులకు శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దంపతులకు చీర సారతో పసుపు కుంకుమ సమర్పించారు, గోవిందస్వామి వరదాచార స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద కొమ్మర్ల గ్రామస్తులు మాట్లాడుతూ మా సంస్కృతి సాంప్రదాయ ఆచారాలలో భాగంగా మా గ్రామస్తురాలైన శ్రీ గోవిందమాంబ వారికి పూర్వపు నుండి స్వామివారు సజీవ సమాధి నిష్ట వహించిన రోజు పసుపు కుంకుమ సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టామని అందులో భాగంగా నేడు కూడా ఆనవాయితీగా మా గ్రామస్తుల సహాయ సహకారాలతో పసుపు కుంకుమ కార్యక్రమాన్ని చేపట్టి అందులో భాగంగా స్వామివారి వంశస్థులకు వస్త్రాలను సమర్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమాల్లో పెద్ద కొమ్మర్ల గ్రామం ప్రజలు పాల్గొన్నారు

## పాక్ ఉగ్రవాదులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జనసేన పులివెందుల సమన్వయకర్త డాక్టర్ హరీష్



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సిందూర్ పై పూర్తి హర్షం వ్యక్తం చేసిన పులివెందుల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త డాక్టర్ హరీష్. పాకిస్తాన్ కి దీపావళి కొంచం త్వరగా వచ్చిందని ఏద్దేవా చేసారు, భారత్ తొ ఇంకో సారి పెట్టుకుంటే భయం పుట్టాలని తెలిపారు, అమాయకులైన యాత్రికులను బలితీసుకోవడమే కాకుండా మోడీ కి హెచ్చరికలు చేయడం వలన యావత్ భారత్ సోఖసంద్రం తొ రోడ్లపైకి వచ్చింది, కానీ భారత్ విలువలతో కూడిన దేశం అని కేవలం 9 ఉగ్రవాదుల స్థావరాల పైన మాత్రమే దాడి జరిపిందని, పాక్ ప్రజల ఒక్కరి పై కూడా దాడి జరపలేదని, భారత్ పాకిస్తాన్ లో ఉన్న అన్ని ఉగ్రవాద సంస్థలను నాశనం చేస్తుందని, జనసేన అధినేత పవన్కళ్యాణ్ కూడా దేశం జోలికి వస్తే అంతా కలిసి వస్తాం అని చాల సార్లు తెలిపారు అని, మేరా భారత్ మహాన్ అని తెలిపారు.

## లింగాల మండల ఆఫీసర్ లందరూ జూమ్ మీటింగ్‌కు తప్పక హాజరు కావాలి

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని అందరు మండల్ లెవెల్ ఆఫీసర్లకు నేడు ఉదయం అనగా 08-05-2025 తేదీన ఉదయం 11 గంటలకు లింగాల మండల ప్రజా పరిషత్ సమావేశ భవనమున(ఎంపీడీఓ ఆఫీస్ ) సీఎంవో ఆఫీస్ వారిచే వీజీస్ మీద జూమ్ మీటింగ్ ఉందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దీనికి తప్పనిసరిగా మండల్ లెవెల్ ఆఫీసర్లు అందరూ హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావలసిన ఆఫీసర్లు లింగాల మండల ఎంపీడీవో ,ఏవో(పి ర్, &ఆర్డి), లింగాల మండల తహసీల్దార్ ,డిప్యూటీ తహసీల్దార్, ఏఈ (పీఆర్ ) లింగాల, ఏఈ (హౌసింగ్ ) లింగాల, ఏ ఈ (ఎలక్ట్రిసిటీ) లింగాలఏఈ ( ఇరిగేషన్)లింగాల.మండల్ సర్వేయర్స్,లింగాల ఎం ఈ ఓ, (I & II), స్టేషన్ హౌస్ ఆఫీసర్ , లింగాల. పైన తెలిపిన అధికారులందరూ తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం

### దర్గా ఏ గఫారియా ట్రస్ట్ కన్వీనర్ ఇస్మాయిల్



కమలాపురం, మేజర్‌న్యూస్ : ఆపరేషన్ సింధూర్ విజయవంతం ఉగ్రవాదం అంతానికి విజయం అని దర్గా ఏ గఫారియా ట్రస్ట్ కన్వీనర్ ఇస్మాయిల్ తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులను తుద ముట్టించేందుకు భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం ఇది భారతీయుల విజయమన్నారు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు అన్ని దేశాలు ఏకం కావాలన్నారు ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ఉగ్రవాదులను అంతం చేయడంతో చనిపోయిన భారతీయుల ఆత్మ శాంతిస్తుందని ఆయన తెలిపారు మన భారతదేశ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అభినందిస్తూ మన భారతదేశ పేరు నిలిపినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ మనీ ఆయన తెలిపారు.

## కిషోరివికాసం పై అవగాహన



రాజుపాళెం, మేజర్‌న్యూస్: బాలికలు కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు బాల్య వివాహాల పై టంగుటూరు లోని అంగన్ వాడి కేంద్రంలో బుధవారం బాలికలకు వేసవి శిక్షణ తరగతులు కిషోరి వికాసం పై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సదస్సులో సచివాలయ మహిళ పోలీస్ తులసి మాట్లాడుతూ బాలికలు కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరం అన్నారు బాల్య వివాహాలపై బాలికల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు తమ దృష్టికి తీసుకురావాలన్న ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ప్రసన్న, క్రిష్ణవేణి అంగన్ వాడి కేంద్రం కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# నేడు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

### కడప రైల్వేస్టేషన్ లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప ప్రతినిధి - మేజర్ న్యూస్: దేశంలో పౌర రక్షణ - ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా.. చేపడుతున్న సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ కార్యక్రమాలపై జిల్లా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర రాజధాని నుండి.. రాష్ట్రంలో పౌర రక్షణ - ముందస్తు భద్రతా చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర డిఫెన్స్ సంస్థల అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విసి ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.సీఎం విసి ముగిసిన అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గురువారం ఉ॥ 11 గం. లకు బాకరాపేట హెచ్పీసీఎల్ లో, సా?? 4 గం. లకు కడప రైల్వేస్టేషన్ లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. మాక్ డ్రిల్ సమయంలో.. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. సివిల్ డిఫెన్స్ రూల్స్ ప్రకారం జిల్లాలో పౌర రక్షణ మాక్ డ్రిల్, రిహార్సల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, ఫైర్, మెడికల్, మొదలైన ఎమర్జెన్సీ సర్వీసులు, ఇతర అధికారులు భాగస్వామ్యం కావాలని, అందుకు సంబంధించిన ఎస్.ఓ.పి. ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి జిల్లాలోని జీజీహెచ్, ఏరియా, జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకుని అన్ని రకాల అత్యవసర చికిత్సలు, మందులను, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. మాక్ డ్రిల్ నిర్వహణపై రెవెన్యూ డివిజన్ ఆర్డీవోలు వారి పరిధిలోని మండలాల్లో పౌర రక్షణ ముందస్తు చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ కార్యక్రమంలో.. జిల్లా యంత్రాంగం, వివిధ జిల్లా అధికారులు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు/వాలంటీర్లు, హోమ్ గార్డ్ (యాక్టివ్/రిజర్వ్ స్ట్) వాలంటీర్లు), ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకెలు, కళాశాల/పాఠశాల విద్యార్థుల చురుకుగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసరావు, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి అర్పించిన ఎస్పీ



కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందని, పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడని కొనియాడారు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ళ చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేశారన్నారు. అల్లూరి సీతారామ రాజు 1897 జులై 4 న విశాఖపట్నం జిల్లా పాండ్రంగి లో జన్మించారు. 9 వ తరగతి వరకు చదివిన అల్లూరి సీతారామరాజు జ్యోతిష్య శాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీ లో ప్రావీణ్యం పొందారన్నారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా మన్యం ప్రజల తో కలిసి పోరాడారన్నారు. గెరిల్లా యుద్ధ తంత్రకలను ఉపయోగించి బ్రిటీష్ సైన్యానికి ముచ్చెమటలు పట్టించారు. స్థానికులు ఆయనను 'మన్యం వీరుడు' అని పిలుచుకునేవారు. ఈ విప్లవాన్ని ఎలాగైనా అణచివేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం.. మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి చాలా మంది రాజు అనుచరులను చంపేసింది. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాస, ఆర్.ఐ లు ఆనంద్, టైటస్, వీరేష్, శ్రీశైలరెడ్డి, శివరాముడు, శ్రీశైల రెడ్డి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఎస్.ఐ లు పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి : సిఐ నర్సింహులు



వేంపల్లె, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని సిఐ నర్సింహులు అన్నారు. బుధవారం సాయంత్రం సిఐ నర్సింహులు వాహనాలను తనిఖీ చేశారు. అలాగే ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా దుకాణాల ముందు వాహనాలను పార్కింగ్ చేయాలని కోరారు. దీంతో దుకాణాలకు చెందిన యాజమానులకు సూచనలు ఇచ్చారు. అలాగే పబ్లిక్ స్థలాల్లో మద్యం త్రాగితే అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు చెప్పారు. కాబట్టి మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను వాహనంలో ఎక్కించుకోరాదని చెప్పారు. వాహనాలను అతివేగంగా నడపడం వలన ప్రమాదాలు జరిగి మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరారు. ఈయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాలెపాడు గ్రామంలో మేలుకొలుపు కళాజాత బృందం అవగాహన సదస్సు

ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: : ఎర్రగుంట్ల మండల పరిధిలోని ప్యాక్షన్ గ్రామమైన మాలెపాడు గ్రామము నందు బుధవారం రాత్రి పోలీస్ కళా జాగృతి బృందం వారిచే మేలుకొలుపు సంబంధించిన నాటక ప్రదర్శన నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కొండాపురం సిఐ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో కలమల్ల ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి వారి సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమము పోలీస్ కళాబృందంచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్షన్ జోన్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

